జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
వరంగల్
హనుమకొండ | మహబూబాబాద్ | జయశంకర్ భూపాలపల్లి | ములుగు | జనగాం
గురువారం 3,ఏప్రిల్ ,2025 www.prajajyothinews.com పేజీలు : 11

## రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ దేశంలోనే ప్రథమం


- పేదల సంక్షేమమే లక్ష్యంగా పథకాల అమలు
- ఘనపూర్ (స్టేషన్) శాసనసభ్యులు కడియం శ్రీహరి
- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



- 2లో..

# పండుగలా రజతోత్సవం

- మహాసభ పనులకు అంకురార్పణ..
- భారీ ఎత్తున చేయనున్న ఏర్పాట్లు
- శాస్త్రోత్తకంగా పూజలు చేసి పనులను ప్రారంభించిన బీఆర్ఎస్
- హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్..





**హనుమకొండ / ఎల్కతుర్తి ఏప్రిల్ 02 (ప్రజా జ్యోతి):** టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ రజతోత్సవ ఉత్సవాన్ని పండుగల నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినే భాస్కర్ పేర్కొన్నారు. ఎల్కతుర్తి మండలంలో ఎమ్మెల్సీలు పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, తక్కళ్లపల్లి రవీందర్ రావు, సభా పర్యవేక్షకులు మాజీ ఎంపీ కెప్టెన్ లక్ష్మీకాంత రావు, మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్, పెద్ది సుదర్శన్‌రెడ్డి, పార్టీ పెద్దలు గ్యాదరి బాలమల్లు, శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి రజితో చివరి సభ ఏర్పాటు పనులను ప్రారంభించారు.

- వివరాలు 2లో..

## రబీ ధాన్యం రా రైస్ మిల్లులలో మిల్లింగ్ చేయలేము

- రైస్ మిల్లర్స్ సమస్యలు పరిష్కరించాలని మంత్రి సీతక్కకు వినతి పత్రం అందజేత
- సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన మంత్రి సీతక్క
- రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షుడు బాదం ప్రవీణ్



**ములుగు జిల్లా బ్యూరో (ప్రజా జ్యోతి):** తెలంగాణ ప్రభుత్వం రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి ధనవంతులు తినే సన్నబియ్యాన్ని ప్రతి పేదవాడికి అందించాలనే సదుద్దేశంతో సన్న ధాన్యం పండించిన రైతులకు క్వింటాల్ కు రూ. 500 రూపాయల బోనస్ ఇచ్చిన గొప్ప ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షుడు బాదం ప్రవీణ్ అన్నారు. ప్రభుత్వం రైతులకు మధ్య అనుసంధానమైన రైస్... 2లో..

## 15000 ఎకరాలలో కేసీఆర్ సభ..



**వరంగల్ బ్యూరో, ఏప్రిల్ 02 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి దిమ్మతిరిగే షాక్ ఇచ్చేందుకు కెసిఆర్ సిద్ధమవుతున్నారు. దాదాపు ఏడాదిన్నర కాలం పాటు%ౌ% ఫామ్ హౌస్ లోనే గడిపిన కేసీఆర్ అతి త్వరలోనే జనా ల్లోకి రాబోతున్నారు. గులాబీ పార్టీ ఆవిర్భావ దినోత్సవం రోజే ముహూర్తం పెట్టుకు న్నారు కేసీఆర్. ఏప్రిల్ 27 అంటే ఈనెల 27వ తేదీన రంగంలోకి దిగబోతున్నారు కేసీఆర్. ఇందులో భాగంగానే ఎర్రవెల్లి లోని ఫామ్ హౌస్ లో.. గులాబీ పార్టీ నేతలతో కీలక సమావేశం నిర్వహించారు కల్వకుంట్ల చంద్రశేఖర రావు. వరంగల్లో భారీ బహిరంగ సభ నిర్వహించడం పైన చర్చించారు కేసీఆర్.దాదాపు 15 వేల ఎకరాలలో ఈ సభ నిర్వహించబోతున్నట్లు సమాచారం అందుతోంది. దీనికోసం దాదాపు 5 నుంచి 10 లక్షల మంది వస్తారని కూడా అంచనా వేస్తున్నారు. రజతోత్సవ మహాసభ పేరుతో ఈ బహిరంగ సభను నిర్వహిస్తున్నారు. ఈ సభ నుంచే కాంగ్రెస్ పై పోరాటం చేసేందుకు%ౌ% నేరుగా కల్వకుంట్ల చంద్రశేఖర రావు బరిలోకి దిగుతారు. ఈ మేరకు అన్ని ఏర్పాట్లు జరిగాయి. 27వ తేదీ నుంచి ఇక కాంగ్రెస్ పార్టీకి చుక్కలు చూపించడం ఖాయమని గులాబీ పార్టీ నేతలు కూడా చెబుతున్నారు.

**గులాబీ పార్టీ ఆవిర్భావ దినోత్సవం రోజే ముహూర్తం పెట్టుకున్నారు కేసీఆర్.**

ఏప్రిల్ 27 అంటే ఈనెల 27వ తేదీన రంగంలోకి దిగబోతున్నారు కేసీఆర్.. ఇందులో భాగంగానే ఎర్రవెల్లి లోని ఫామ్ హౌస్ లో..

- వివరాలు 2లో..

## రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ దేశంలోనే ప్రథమం

జనగామ స్టాఫ్ రిపోర్టర్, ఏప్రిల్ 02 (ప్రజాజ్యోతి):

రాష్ట్రంలోని అన్ని రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ దేశంలోనే ప్రథమమని ఘనపూర్ (స్టేషన్) శాసనసభ్యులు కడియం శ్రీహరి పేర్కొన్నారు బుధవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సన్న బియ్యం పంపిణీ పథకంపై విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా మొదటిసారిగా రాష్ట్రంలోని రేషన్ లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 30 (ఉగాది రోజున) ప్రారంభించారని గుర్తుచేశారు. రాష్ట్రంలో మొత్తం 90 లక్షల రేషన్ కార్డుదారులు ఉన్నారని, వాటి ద్వారా 2 కోట్ల 81లక్షల 50 వేల మంది లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేయనున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమమే లక్ష్యంగా, ప్రతి నిరుపేదకు కడుపునిండా నాణ్యమైన సన్న బియ్యం బువ్వను అందించాలనే సంకల్పంతో ఈ పథకాన్ని అమలు చేస్తోందని వివరించారు. ఈ పథకం పక్కదారి పట్టకుండా, ఎటువంటి అవినీతి, అక్రమాలకు తావులేకుండా అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని, ప్రతి ఒక్క లబ్ధిదారులు ఈ సన్న బియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని (335)రేషన్ దుకాణాల ద్వారా (1,61,264) అన్ని రేషన్ కార్డుల లబ్ధిదారులకు (3,151) మెట్రిక్ టన్నుల సన్న బియ్యాన్ని పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు. ఎక్కడా కూడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకున్నామని తెలిపారు. అంతకుముందు ఘనపూర్ (స్టేషన్), జాఫర్గఢ్, చిల్పూర్, రఘునాథపల్లి మండలాల వారీగా పలువురు లబ్ధిదారులకు ఈ సందర్భంగా సన్న బియ్యాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి ఘనపూర్ (స్టేషన్) శాసనసభ్యులు కడియం శ్రీహరి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓలు గోపీరాం, వెంకన్న, ఇంఛార్జి డీసీఎస్ఓ ఇర్ఫాన్ అహ్మద్ ఖాన్, డీఎం సీఎస్ హతీరాం, తహసీల్దార్లు వెంకటేశ్వర్లు, సరస్వతి, శంకరయ్య, ఇతర సంబంధిత అధికారులు, లబ్ధిదారులు, రేషన్ డీలర్లు, సిబ్బంది, పాత్రికేయులు, పాల్గొన్నారు.

## రబీ ధాన్యం రా రైస్ మిల్లులలో మిల్లింగ్ చేయలేము

**ములుగు జిల్లా బ్యూరో (ప్రజా జ్యోతి):** తెలంగాణ ప్రభుత్వం రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి ధనవంతులు తినే సన్నబియ్యాన్ని ప్రతి పేదవాడికి అందించాలనే సదుద్దేశంతో సన్న ధాన్యం పండించిన రైతులకు క్వింటాల్ కు రూ. 500 రూపాయల బోనస్ ఇచ్చిన గొప్ప ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షుడు బాదం ప్రవీణ్ అన్నారు. ప్రభుత్వం రైతులకు మధ్య అనుసంధానమైన రైస్ మిల్లర్లను పాలసీ తయారు చేసే సమయంలో ప్రభుత్వాలు అధికారులు రైస్ మిల్లర్లను కూడా భాగస్వామ్యం చేసినట్లైతే గ్రౌండ్ లెవెల్ లో ఉన్న నిజాలు తెలిసే అవకాశం ఉంటుందని, కానీ ఇంత పెద్ద వ్యవస్థలో నిర్ణయాలు తీసుకునే సమయంలో రైస్ మిల్లర్ల ప్రమేయం లేకపోవడం బాధాకరమని అన్నారు. సన్న దాన్యంలో 67 శాతం బియ్యం పెట్టలేమని అనేది అందరికీ తెలిసిన విషయం అయినా నూతన ప్రభుత్వానికి సహకరించాలని ఉద్దేశంతో కొంత నష్టం జరిగిన 2024- 25 ఖరీఫ్ సీజన్ లో ధాన్యం దిగుమతి చేసుకొని సన్న బియ్యం డెలివరీలు చేస్తున్నామని తెలిపారు. ఈ రబీ సీజన్ లో వచ్చే సన్న ధాన్యం గాని దొడ్డు ధాన్యం గాని ఎండల తీవ్రత వల్ల నీటి ఎద్దడి వల్ల బాయిల్డ్ మిల్లర్లకు మాత్రమే పనికి వస్తాయి. బాయిల్డ్ బియ్యం ఇవ్వడానికి మాత్రమే పనికి వస్తాయి. ప్రభుత్వం, అధికారులు సన్నధాన్యం దిగుమతి చేసుకొని రా రైస్ ఇవ్వాలని చెబుతున్నారు. అధిక ఉష్ణోగ్రతల వల్ల నీటి ఎద్దడి వల్ల అవి పూర్తిగా రా రైస్ మిల్లులలో మిల్లింగ్ చేస్తే నూకలుగా పరంగా మాత్రమే వస్తాయి బియ్యం రావని అందరికీ తెలిసిన విషయమే. కానీ ప్రభుత్వం మాత్రం రా రైస్ ఇవ్వాల్సిందే అని చెబుతుంది. ఇది నిజంగా రైస్ మిల్లర్లు ఒక్కరు కూడా మార్కెట్ లో లేకుండా డిఫాల్ట్ గా మిగిలిపోయే ప్రమాదం ఉంది. రాష్ట్రంలో పండించిన ఏ ధాన్యమైనా రాష్ట్ర ప్రభుత్వం బోనస్ ఇచ్చినట్లైతే కేంద్ర ప్రభుత్వం అట్టి దాన్యంకు సంబంధించి బియ్యం సేకరణ చేయదు. అందువల్ల ఇప్పుడు పండించిన సన్న ధాన్యం బాయిల్డ్ రైస్ ఇస్తామన్నా కూడా కేంద్ర ప్రభుత్వం ఎఫ్ సిఐ వారు తీసుకోరు. దీంతో ఏమి చేయాలో అర్థం కాని పరిస్థితిలో మిల్లర్లు ఉన్నారని బాదం ప్రవీణ్ ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే నిజాయితీగా వ్యాపారం చేసుకోవాలనే ఉద్దేశంతో ఈ సీజన్ కు సంబంధించి సన్నధాన్యం దిగుమతులు చేసుకోలేమని రా రైస్ ఇవ్వలేమని బుధవారం మంత్రి సీతక్కకు రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షుడు బాదం ప్రవీణ్ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. స్పందించిన మంత్రి సీతక్క సివిల్ సప్లైస్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో, సిఎం రేవంత్ రెడ్డితో మాట్లాడి సమస్యను పరిష్కరించే విధంగా చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు.

## పండుగలా రజతోత్సవం



**హనుమకొండ /ఎల్కతుర్తి ఏప్రిల్ 02 (ప్రజా జ్యోతి):** టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ రజతోత్సవ ఉత్సవాన్ని పండుగల నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినే భాస్కర్ పేర్కొన్నారు. ఎల్కతుర్తి మండలంలో ఎమ్మెల్సీలు పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, తక్కళ్లపల్లి రవీందర్ రావు, సభా పర్యవేక్షకులు మాజీ ఎంపీ కెప్టెన్ లక్ష్మీకాంత రావు, మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్, పెద్ది సుదర్శన్‌రెడ్డి, పార్టీ పెద్దలు గ్యాదరి బాలమల్లు, శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి రజితో చివరి సభ ఏర్పాటు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎల్కతుర్తి మండల కేంద్రానికి ఆనుకొని ఉన్న చింతలపల్లి గ్రామ శివారు వ్యవసాయ భూముల్లో సభా వేదిక నిర్మాణ పనులకు కొబ్బరి కాయలు కొట్టారు. అనంతరం దాస్యం వినయ్ భాస్కర్ గారు మాట్లాడుతూతెలంగాణ స్వరాష్ట్ర సాధనే ధ్యేయంగా ఏర్పడిన పార్టీ నాటి టీఆర్ఎస్ నేటి బీఆర్ఎస్ తెలంగాణ కోసం తెగించి కొట్లాడిన, త్యాగాలు చేసిన నాయకులు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రదాత శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అనే కొనియాడారు. 14 ఏండ్లు తెలంగాణ కోసం కొట్లాడిన పార్టీ బీఆర్ఎస్ పార్టీ సాధించిన తెలంగాణను దేశంలోనే నంబర్ 1గా నిలిపిన నాయకుడు కేసీఆర్, 10 సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో తెలంగాణ ప్రజలకు సుపరిపాలన అందించారు. 15 నెలలుగా తెలంగాణ ప్రజల గొంతుకగా, ప్రధాన ప్రతిపక్షంగా బీఆర్ఎస్ కాంగ్రెస్ అసమర్థ పాలనపై పోరాడుతుందని అన్నారు. తెలంగాణ కోసం కొట్లాడిన పార్టీ రజతోత్సవ వేడుకలకు వరంగల్ వేదిక కావడం సంతోషంగా ఉందని, సభను విజయంతం చేసేందుకు లక్షలాది మంది సభకు స్వచ్ఛందంగా తరలి రావాలని పిలుపునిచ్చారు. మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ బాబు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ 25 ఏండ్ల పండుగను ఎల్కతుర్తి గడ్డ మీద నిర్వహించుకోవడం, ఇందుకు అవకాశం ఇచ్చిన కేసీఆర్ కు, సభను నిర్వహించుకునేందుకు అనుమతి ఇచ్చిన రైతులకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. సభకు వచ్చే ప్రజలకు సకల సౌకర్యాలు కల్పించేందుకు అన్ని విధాల కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూదాదాపు 160 ఎకరాల్లో సభను నిర్వహించనున్నామని అందుకు సంబంధించిన పనులకు నేడు అంకురార్పణ చేసినట్లు పేర్కొన్నారు. 1200 నుంచి 1600 ఎకరాల్లో పార్కింగ్ ఇతర వసతులు కల్పిస్తున్నట్లు, సుమారు 5 లక్షల నుంచి 10 లక్షల మంది ప్రజలు సభకు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రజలకు కావాల్సిన వాటర్ బాటిళ్లు, మజ్జిగ ప్యాకెట్లను సిద్ధం చేయడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూకేసీఆర్ తెలంగాణ ఉద్యమంలో సాధించిన తెలంగాణ అభివృద్ధిలో ఓరుగల్లుకు ప్రముఖ పాధ్యానతను ఇచ్చారని నాడు ఉద్యమంలో, నేడు తెలంగాణ ప్రజల కోసం ప్రతిపక్షంలోనూ ప్రజల గొంతుకై వినిపించేందుకు వరంగల్ గడ్డ వేదిక కానుందన్నారు. ఏప్రిల్ 27న నిర్వహించనున్న సభను విజయవంతం చేసేందుకు సమిష్టిగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్, చల్లా ధర్మారెడ్డి, శంకర్ నాయక్, మాజీ చైర్మన్లు మర్రి యాదవ రెడ్డి, వాసుదేవ రెడ్డి, సతీష్‌రెడ్డి, భరత్ కుమార్ రెడ్డి, చింతం సదానందం, యువ నాయకులు వొడితల ఇంద్రనీల్, కార్పొరేటర్లు బొంగు అశోక్ యాదవ్, సోదా కిరణ్, నాయకులు నరెడ్ల శ్రీధర్, కొండపాక రఘు, రాకేష్ రెడ్డి, పులి రజినికాంత్, జోరిక రమేష్, రామ్మూర్తి, చింతల యాదగిరి, స్థానిక ఎల్కతుర్తి నాయకులు పాల్గొన్నారు.

## 15000 ఎకరాలలో కేసీఆర్ సభ..

గులాబీ పార్టీ నేతలతో కీలక సమావేశం నిర్వహించారు కల్వకుంట్ల చంద్రశేఖర రావు. వరంగల్లో భారీ బహిరంగ సభ నిర్వహించడం పైన చర్చించారు కేసీఆర్. దాదాపు 15 వేల ఎకరాలలో ఈ సభ నిర్వహించబోతున్నట్లు సమాచారం అందుతోంది. దీనికోసం దాదాపు 5 నుంచి 10 లక్షల మంది వస్తారని కూడా అంచనా వేస్తున్నారు. రజతోత్సవ మహాసభ పేరుతో ఈ బహిరంగ సభను నిర్వహిస్తున్నారు. ఈ సభ నుంచే కాంగ్రెస్ పై పోరాటం చేసేందుకు%`% నేరుగా కల్వకుంట్ల చంద్రశేఖర రావు బరిలోకి దిగుతారు. ఈ మేరకు అన్ని ఏర్పాట్లు జరిగాయి. 27వ తేదీ నుంచి ఇక కాంగ్రెస్ పార్టీకి చుక్కలు చూపించడం ఖాయమని గులాబీ పార్టీ నేతలు కూడా చెబుతున్నారు.

## సన్న బియ్యం పంపిణీలో కేంద్రం వాటా ఎంతో చెప్పాలి..!

- రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఇచ్చేది ఒక కిలో మాత్రమే..!
- రేషన్ షాపుల్లో ప్రధాని ఫోటో లేకపోవడం బాధాకరం
- అర్హత లేని వ్యక్తులు రేషన్ బియ్యం పంపిణీ చేస్తున్నారు..!
- ఎమ్మార్వో కార్యాలయం ముందు నిరసన తెలిపిన బిజెపి నేతలు
- ప్రోటోకాల్ మరిచిన అధికారులపై చర్యలు చేపట్టాలి
- కమలాపూర్ మండల బిజెపి అధ్యక్షుడు ర్యాకం శ్రీనివాస్



కమలాపూర్ ఏప్రిల్ 2 ప్రజా జ్యోతి న్యూస్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సన్నబియ్యం ఉచిత పంపిణీ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వం వాటా ఎంతో బహిర్గతంగా చెప్పాలని, కేవలం రాష్ట్ర ప్రభుత్వం మాత్రమే సన్న బియ్యం అందిస్తున్నట్లు చెప్పడం సిగ్గుచేటని బిజెపి మండల అధ్యక్షుడు ర్యాకం శ్రీనివాస్ అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఎమ్మార్వో సురేష్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 5 కిలోల బియ్యం పంపిణీ చేస్తున్నప్పటికీ కేవలం తెలంగాణ ప్రభుత్వ మాత్రమే పంపిణీ చేస్తున్నట్లు, సన్నబియ్యం కేంద్ర ప్రభుత్వానికి ఎలాంటి హక్కు లేదన్నట్లుగా చిత్రీకరించడం, పైగా ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటం లేకుండా, ఎమ్మెల్యేగా పోటీచేసి ఓడిపోయిన అర్హత లేని ప్రణవ్ లాంటి వ్యక్తులతో బియ్యం పంపిణీ కార్యక్రమం చేయడం సరికాదు అన్నారు. ప్రోటోకాల్ పాటించకుండా అర్హత లేని వ్యక్తులతో బియ్యం పంపిణీ చేయడంపై సమగ్ర విచారణ జరిపి సంబంధిత అధికారులపై చర్యలు చేపట్టాలన్నారు. దేశంలో పేద ప్రజల కోసం బిజెపి పార్టీ చేస్తున్న పనులను చూసి ఓర్వలేక ఇలాంటి దుష్ప్రచారాలు చేయడం సరికాదన్నారు. రాజ్యాంగం పట్ల, రాజ్యాంగ విధానాల పట్ల బిజెపి ఎప్పటికీ నిబద్ధతతో నిజాయితీతో పేద ప్రజలకు అండగా నిలబడుతుందని కాంగ్రెస్ పార్టీ కుట్రలు చేసి ఎస్సీ వర్గీకరణ సాధనతో ఎస్సీ ఎస్టీ ప్రజల్లో బిజెపిపై వచ్చిన నమ్మకాన్ని తుడిచేయడానికి జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాలు చేపడుతున్నారని, ప్రజల్లో బిజెపి పార్టీ ఆదరణను చూసి తెలంగాణలో కాంగ్రెస్ భయపడుతుందని రానున్న కాంగ్రెస్ భవితవ్యం ప్రజలే చెబుతారని, స్థానిక సంస్థల్లో బిజెపి పార్టీ అనూహ్య రీతిలో స్థానాలు కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చెలిక శ్రీనివాస్, తోట సురేష్, కట్కూరి అశోక్ రెడ్డి, భూపతి ప్రవీణ్, తుమ్మ శోభన్ బాబు, బండి కోటేశ్వర్, పుల్ల అద్భుతరావు, ఇనుగాల రత్నాకర్, జెట్టి సారంగపాణి, బండారి సుధాకర్, పాక కుమారస్వామి, పెండ్యాల ప్రభాకర్ రెడ్డి, ధర్మల ప్రతాప్, పెండ్యాల తిరుపతి, వాసాల సత్తయ్య, నాసాని రాజు, శనిగరం సంపత్, పుల్ల రాజ్ కుమార్, పోలోజు రాజేశం, చేరాల రాంబాబు, గుర్రం సురేష్, రావుల ఆకాష్, కదారి గణేష్, ఖాట్మండ్ల రాజేశ్వరరావు, బండి వినయ్ సాగర్, సంఘ ఐలయ్య, గూడూరి ప్రసాద్, వరికోలు రాజేందర్, చెర్రిపల్లి రతన్ కుమార్, పబ్బు సుభాష్, మాట్ల మొగిలి, ఒస్సుల రత్నం, పుల్ల సంజీవ్, మోకిడే సాంబయ్య, మోకిడే వెంకటేశ్వర్లు, బండి లక్ష్మణ్, కోడూరి కుమార్, పసునూటి రాణా ప్రతాప్, పులి సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కుంటపల్లి గ్రామంలో సన్నబియ్యం పంపిణీ



**సంగెం,ఏప్రిల్ , 2(ప్రజాజ్యోతి):**
మండలంలోని కుంటపల్లి గ్రామంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సన్నబియ్యం పథకాన్ని బుధవారం రోజున కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు పెంతాల ప్రతాప్,మాజీ ఎంపిటీసీ కాగితాల జగన్నాదాచారి,మండల నాయకులు జున్న రాజమల్లు యాదవ్,జున్న రమేష్,గోపతి రాజు కుమార్,యువ నాయకుడు కావటి రాజు యాదవ్(కేటీఆర్),నాయకులు చిర్ర సునీల్,జున్న రాజు కుమార్,పుల్ల ఎల్లయ్య,దానం స్వామీ,డీలర్ మొగిలి,తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత చదువులు చదివి అత్యున్నత స్థాయికి ఎదగండి

**-కొత్తగూడ ఎంఈఓ గుమ్మడి లక్ష్మీనారాయణ**



**కొత్తగూడ ఏప్రిల్ , 2(ప్రజాజ్యోతి):**
పది పరీక్షలు ముగిసిన సందర్భంగా... చివరి రోజున కొత్తగూడ మండలం గాంధీనగర్ గిరిజన గురుకుల పరీక్ష కేంద్రంలో పరీక్షల అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మండల విద్యాధికారి గుమ్మడి లక్ష్మి నారాయణ ఉన్నత చదువుల పట్ల అవగాహన కల్పించారు. పదిలో ఉత్తీర్ణత సాధించిన ప్రతి విద్యార్థి... ఇంటర్, ఆ పై చదువుల్లో రాణించి ఉన్నతులుగా జీవితంలో స్థిరపడాలని సూచించారు. జీవితంలో పదో తరగతి.. తొలి మెట్టు... ఇక్కడ పట్టు తప్పకుండా ముందుకెళ్లాలని, తప్పినా... నిరుత్సాహానికి లోనుకావద్దన్నారు. ముఖ్యంగా మొబైల్ ఫోన్ ఎంత అవసరమో... అంతే ప్రమాదం కూడా ఉందని, అవసరానికి మించి ఉపయోగించడం అలవాటు చేసుకోవాలన్నారు. ఇంటర్ ప్రవేశానికి ప్రకటన వచ్చిన గురుకుల కళాశాలలు, పాలిటెక్నిక్. ప్రతి దానికి ధరఖాస్తూ చేసుకోవాలని సూచించారు. కొత్తగూడ పోలీస్ కానిస్టేబుల్ ప్రశాంత్ గారు సైబర్ క్రైమ్ నేరాలపై అవగాహన కల్పిస్తూ.. అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కానిస్టేబుల్ కృష్ణ, క్లస్టర్ రిసోర్స్ పర్సన్ ఉపేందర్ ఉన్నారు.

## సన్నబియ్యం పేదలకు వరం

**-పలు గ్రామాల్లో ఉచిత సన్నబియ్యం పథకం ప్రారంభం**

**-ప్రతి పేదోడికి అందేలా కృషి చేస్తామన్నా సురేష్ నాయక్**



**కోడకండ్ల రూరల్ ఏప్రిల్ , 2(ప్రజాజ్యోతి):**
ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి ఆదేశానుసారం మండలంలోని గిర్నితండ, రామన్నగూడెం,లక్ష్మకపల్లి గ్రామ పంచాయితీల్లో ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మండల పార్టీ అధ్యక్షుడు ధరావత్ సురేష్ నాయక్ ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత సన్న బియ్యం పథకాన్ని లబ్ధిదారులకు స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా సురేష్ నాయక్ మాట్లాడుతూ.. ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు తీసుకువస్తున్నాం, అందులో భాగంగా, ఉచిత సన్న బియ్యం పథకం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు నాణ్యమైన బియ్యాన్ని అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వచ్చిందని తెలిపారు.రైతుల కష్టానికి గౌరవాన్ని కల్పించడంతో పాటు, పేద ప్రజలు ఆకాలికి గురికాకుండా పోషకాహారాన్ని అందించడమే ఈ పథక ప్రధాన ఉద్దేశమని అన్నారు. ఈ పథక ఫలాలు ప్రతి అర్హ కుటుంబానికి చేరేలా తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రాజేష్ నాయక్,సుధీర్ నాయిక్ , జిట్టే బోయిన సోమన్న, జంపాల శ్రీను, వంకుడోత్ రవీందర్ , భిక్షపతి పాల్గొన్నారు.

# దక్షిణ భారత తొలి బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్




**నర్సంపేటఏప్రిల్ , 2(ప్రజాజ్యోతి):**
దక్షిణ భారత తొలి బహుజన చక్రవర్తి శ్రీ శ్రీ శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ అన్నారు.శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315వ వర్ధంతి సందర్భంగా నర్సంపేట పట్టణం లోని పాపన్న సెంటర్, వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పాపన్న గౌడ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. తెలంగాణ ఆత్మగౌరవానికి, ధీరత్వానికి ప్రతీకగా నిలిచిన సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్, సబ్బండ వర్గాలకు రాజకీయ, సామాజిక సమానత్వం కోసం చేసిన కృషి చరిత్రలో నిలిచిపోతుందన్నారు.కుల మతాల వివక్ష లేకుండా అన్ని వర్గాలు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కావాలనే సమసమాజ ప్రజాస్వామిక స్ఫూర్తితో ఆనాటి కాలంలోనే పోరాడిన తెలంగాణ శివాజీ బహుజన చక్రవర్తి అని పేర్కొన్నారు.సర్వాయి పాపన్న గౌడ్ పోరాటం స్ఫూర్తిగా తీసుకొని బహుజనులు ఉద్యమించాలని రమేష్ గౌడ్ పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమములో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సొల్తీ సారయ్య గౌడ్,వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు జూలూరి హరిప్రసాద్ గౌడ్,మోకు దెబ్బ హన్మకొండ జిల్లా అధ్యక్షులు తోటకూరి రాందాస్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల శ్రీ రాం గౌడ్, గౌరవ అధ్యక్షులు ఆరెల్లి శ్రీనివాస్ గౌడ్, సొల్తీ సునిల్ గౌడ్, ఉమ్మాగాని గణేష్ గౌడ్, పోశాల సురేష్ గౌడ్,వళ్ళాల అంకూస్ గౌడ్, వేముల రవి గౌడ్, బత్తిని సాంబయ్య గౌడ్,సాంబరాతి మల్లేశం, నీలారాపు నరేందర్, సొల్తీ పెద్ద సాంబయ్య గౌడ్, గండి రాము గౌడ్, సొల్తీ చిన్న సాంబయ్య గౌడ్ పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత



**-ప్రతి వర్షపు చుక్కను ఒడిసి పట్టి నీటి నిల్వలను పెంపొందించుకుందాం.**

**-పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి.**

**-వాటర్ షెడు యాత్రను ప్రారంభించిన ఎమ్మెల్యే,**

**-నీటి సంరక్షణ ద్వార భూసారం పెంపొందించుకోవాలి.**

**రాయపర్తి, ఏప్రిల్ , 2(ప్రజాజ్యోతి):**
రాయపర్తి మండలంలోనీ కొలనపల్లి గ్రామంలో బుధవారం వాటర్ షెడ్ యాత్ర ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రారంభించిన పాలకుర్తి శాసన సభ్యులు యశస్విని రెడ్డి. వాటర్ షెడ్ యాత్ర ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని యాత్రను ప్రారంభించారు. కోలన్ పెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నీ ప్రాంగణంలో మొక్కలు నాటినారు.పర్యావరణ పరిరక్షణలో భాగంగా పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటిన ఏం.ఎల్. ఏ విద్యార్థులకు పచ్చదనాన్ని అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వాతావరణ సమతుల్యత నీటి సంరక్షణ మాత్రమే కాకుండా పర్యావరణ పరిరక్షణ కూడా ఎంతో కీలకమని, మొక్కలు నాటడం ద్వారా వాతావరణ సమతుల్యత సాధించవచ్చని వివరించారు. పరిశుభ్రత మరియు ఆరోగ్యం: పాఠశాల పరిసరాలను హరితమయంగా మార్చడం ద్వారా విద్యార్థులకు ఆరోగ్యకంమైన వాతావరణం అందించవచ్చని తెలిపారు. నీటి సంరక్షణ ,భూసారం పెంపొందించి వ్యవసాయాన్ని మెరుగుపరిచే లక్ష్యంతో వాటర్ షెడ్ ప్రాజెక్టులను ముందుకు తీసుకెళ్లడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ప్రజల భాగస్వామ్యం: ప్రతి గ్రామంలో ప్రజల సహకారంతో నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని పిలుపుని చ్చారు. చెట్ల పెంపకం మొక్కలు నాటడం ద్వారా భవిష్యత్ తరాలకు మంచి పర్యావరణాన్ని అందించవ చ్చని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు.

## చలో ఆదివాసీ జోడెన్ ఘాట్ ఏప్రిల్ 12,13,14 తేదీలలో రాష్ట్ర మహా సభలు

**-తుడుందెబ్బ రాష్ట్ర నాయకులు ఆగబోయిన రవి పిలుపు**

**కొత్తగూడ ఏప్రిల్ , 2(ప్రజాజ్యోతి):**
తెలంగాణ రాష్ట్రము లోని ఆదివాసీలు తమ అస్తిత్వంను,కోల్పోయి బ్రతుకు జీవుడా అంటూ అభివృద్ధి కి దూరంగా,ప్రభుత్వ, సంక్షేమ పథకాలకు నోచుకోకుండా,ఆదివాసీ నిరుద్యోగ యువత కు ఉద్యోగ కల్పన,ఉపాధి,లేక పోవడం తో,తీవ్ర మనో వేదనకు గురౌ తున్నారని,రాష్ట్రము లోని ఆదివాసీల భూములు వలస వాదుల,అదీనం అక్రమంగా దోపిడీ కి గురైన విధానము ను గిరి గ్లాని కమీషన్ రిపోర్ట్ తేట తెల్లం చేసిన విషయం,ప్రభుత్వా లకు తెలిసినా ఆదివాసీల దోపిడీ చేసిన వర్గాలకే ప్రభుత్వాలు రాజకీయ పార్టీలు, వంతపాడుతున్నాయని,ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో ప్రత్యేకంగా స్వయం పాలన అధికారం అమలులో ఉందనే నిజం తెలిసినా పాలకులు తమ రాజకీయ అధికారం కోసం ఆదివాసీలను అణిచి వేసే ధోరణి తో ఆదివాసీల పై,కుట్ర పూరిత విధానాలు అనుసరించి చొర బాటు దారుల తో ఆదివాసీ ప్రాంతం ను చిన్నా భిన్నం చేస్తూ ఆదివాసీ ల మనుగడ కు తీవ్ర ఆటంకం కల్గిస్తున్న భూర్జువ రాజకీయ పార్టీలు,వలస వాద గిర్జనేతరుల,భారీ నుండి ఆదివాసీలను కాపాడు కునేందుకు, ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ,రాష్ట్ర మహాసభ లను ,కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా,కెరమేరి మండలం, కొమురం భీమ్ యుద్ధ భూమి అయిన జోడెన్ ఘాట్ లో భారీ ఎత్తున నిర్వహించడం జరుగుతుంది, ఈ రాష్ట్ర మహాసభల కు వక్తలుగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమ నేత ప్రొపెసర్ ఆచార్య కోదండరాం, ఓయూ ప్రిన్సిపాల్ ప్రొపెసర్ కాశీం, విశ్రాంత ప్రొపెసర్ హరగోపాల్ లు హాజరై ప్రసంగిస్తారని,ఈ మహా సభల విజవంతం కోసం తుడుందెబ్బ రాష్ట్ర,జిల్లా మండల ముఖ్య నాయకత్వం హాజరై విజయవంతం చేయాలనీ తుడుందెబ్బ రాష్ట్ర కో కన్వీనర్ ఆగబోయిన రవి, ఈ రోజు కొత్తగూడ గ్రామ పంచాయితీ,అవరణం లో జిల్లా అధ్యక్షులు కుంజ నర్సింగ రావు అధ్యక్షతన జరిగినపిలుపునిచ్చారు, అల్లెం జంపయ్య,సిడం రమేష్ ,సిద్దబోయినలక్ష్మీ నారాయణ,సతీష్, లుపాల్గొన్నారు.



## సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలంపాట వెనక్కి తీసుకోవాలి

**- సిపిఎం**



**పాలకుర్తి ఏప్రిల్ , 2 (ప్రజాజ్యోతి):**
సెంట్రల్ యూనివ ర్సిటీ భూముల వేలంపాటను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆపాలని యూనివర్సిటీలో పోలీసు నిర్బంధాన్ని నిలిపి వేయాలని అక్రమంగా విద్యార్థి నేతల పై పెట్టిన కేసులు ఎత్తి వేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న మండల కార్యదర్శి మాచర్ల సారయ్య డిమాండ్ చేశారు బుధవారం మండల కేంద్రం రాజీవ్ చౌరస్తాలో సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలంపాట వెనికి తీసుకోవాలని సిపిఎం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైదరాబాద్ లోని సెంట్రల్ యూనివర్సిటీ 400 ఎకరాల భూమిని, రాష్ట్ర ప్రభుత్వం అమ్మకానికి పెట్టడం సమంజసం కాదని, ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఆందోళన చేస్తున్న యూని వర్సిటీ విద్యార్థులను భయ భ్రాంతులకు గురిచేస్తూ పోలీసులు లాఠీచార్జి చేయడం తీవ్రంగా ఖండిస్తున్నా మన్నారు. సెంట్రల్ యూనివర్సిటీ భూములను కాపాడుకోవాల్సిన సమయ మని,ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ, సామాజిక తరగతుల నుండి పేద మధ్యతరగతి విద్యార్థులు యూనివర్సిటీలో విద్యను అభ్యసిస్తున్నా రన్నారు. యూనివర్సిటీ భూముల్లో ఉన్న బుల్డోజర్లు, జెసిబిలను బయటికి పంపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు మాసంపల్లి నాగయ్య, ఏదునూరి మదార్, బెల్లి సంపత్, పనికర రాజు, నక్క రమేష్, కొంకటి బుచ్చయ్య, సిఐటియు నాయకులు ఏనుగతల వెంకన్న, తోట రాజు, పెండ్లి భాస్కర్,రాచర్ల రాజు, నాగరాజు,కరీం, సందీప్, ఎండి మైబు, ఎండి అబ్బాస్, కుమార్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలు సన్నబియ్యం బువ్వ తినాలన్నదే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**-వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**



**పర్వతగిరి, ఏప్రిల్ , 2 (ప్రజాజ్యోతి):** మండల పరిధి లోని రోళ్ళకల్లు గ్రామం లో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు బుధవారం రోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రతి పేదవాడి ఇంటికి సన్నబియ్యం చేరాలన్న చారిత్రాత్మక పథకానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శ్రీకారం చుట్టారని,ఏ ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని రద్దు చేయలేరని, పేదవారి గుండెల్లో ఈ పథకం శాశ్వతంగా నిలిచిపోతుందన్నారు. శ్రీమంతులే కాదు పేద ప్రజలు కూడా సన్న బియ్యం తినాలని అని, ప్రతిరోజు పండుగ కావాలన్నదే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. పేద బడుగు బలహీన వర్గాల గురించి ఆలోచించేది కాంగ్రెస్ పార్టీ అని,మత సామరస్యాన్ని కాపాడేది కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. కులగణన చేసి బీసీ లకు విద్యా, ఉద్యోగ, సామాజిక, ఆర్థిక కారణాలు ఆర్థిక అసమానతలు తొలగి అందరూ సమానత్వంగా ఉండేలా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న తెల్ల రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు నేటి నుండి సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని అన్నారు. ప్రజల జీవన ప్రమానాలు పెంపొందించేందుకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# జై బాపు జై భీమ్ జై సంవిధాన్ పాదయాత్ర

**-పాదయాత్ర లో పాల్గొన్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**

**వర్ధన్నపేట ఏప్రిల్ , 2(ప్రజాజ్యోతి):** ఏఐసీసీ పిసిసి ఆదేశాల మేరకు వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కాంగ్రెస్ నాయకులు పాదయాత్ర నిర్వహించారు. జై బాపు , జై భీమ్, జై సంవిధాన్ పై అవగాహన కల్పిస్తూ కొత్త బస్టాండ్ నుంచి పిరంగడ్డ వరకు




పెద్ద ఎత్తున పాదయాత్ర నిర్వహించారు. వర్ధన్నపేట శాసన సభ్యులు కేఆర్ నాగరాజు వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ టేస్కబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వర్ రావు జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజ్ స్టేట్ కో– ఆర్డినేటర్ పులి అనిల్ పలువురు అంబేద్కర్ విగ్రహానికిపూల మాల వేసి నివాళులర్పించి పరిరక్షణ యాత్ర ను ప్రారంభించారు. రెండు కిలోమీటర్లకు పైగా పాదయాత్ర నిర్వహించిన అనంతరం అంబేద్కర్ సెంటర్ వద్ద డీజే పాటలతో కార్యకర్తలు డాన్సులు వేశారు. ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మహిళలతో కలిసి పాటతో అడుగులు కలిపారు. అనంతరం ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ వరద రాజేశ్వర్ రావు లు మాట్లాడారు... భారతదేశ రాజ్యాంగం అమలుకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. నేడు పేద,బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరటం లేదని,ప్రధానికి పేద ప్రజల కంటే బడా బాబులు ముఖ్యం అన్నారు. రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదు,అంబెడ్కర్, గాంధీ, పూలే లాంటి గొప్ప వాళ్ళ ఆలోచనలతో కూడిన ఒక పవిత్ర గ్రంథం అన్నారు. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అనగదొక్కాలని చూస్తుందన్నారు. అమిత్ షా అంబెద్కర్ ని పార్లమెంట్ సాక్షిగా అవమానించారన్నారు. గ్రామ మండల స్థాయిలో ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకొని వెళ్లాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధికార ప్రతినిధి నిమ్మని శేఖర్ రావు, ఏఎంసి చైర్మన్ నరకుడు వెంకటయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, టౌన్ అధ్యక్షులు మైస సురేష్, జిల్లా నాయకులు పోశాల వెంకన్న, మహమ్మద్ చోటే, దేవస్థానం చైర్మన్ కమ్మగొని ప్రభాకర్, మండల యూత్ అధ్యక్షుడు పత్రి భాను ప్రసాద్, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల, గ్రామ, డివిజన్ నాయకులు, కార్యకర్తలు యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# దుర్గమ్మ పండుగ వేడుకలలో పాల్గొనుటకు ముదిరాజులకు టీ షర్టు పంపిణీ చేసిన ఎస్.ఆర్.ఆర్ ఫౌండేషన్



**రాయపర్తి, ఏప్రిల్ , 2 (ప్రజాజ్యోతి):** రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు బుధవారం రాయపర్తి మండలం కొత్తూరు గ్రామంలోత్వరలో త్వరలో ప్రతిష్టించే శ్రీ శ్రీ పెద్దమ్మ తల్లి ఉత్సవాలలో భాగంగా ముదిరాజ్ కమిటీ వాళ్లకు ఎస్. ఆర్. ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో టీ షర్ట్స్ లను పంపిణి చేసిన ఎస్. ఆర్. ఆర్.ఫౌండేషన్ చైర్మన్, బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమం లో స్థానిక మాజీ సర్పంచ్ కందికట్ల స్వామి, ఆలయ కమిటీ సభ్యులు, పాల్గొన్నారు. 19

# ప్రశాంతంగా ముగిసిన పదవ తరగతి పరీక్షలు

**-ఎంఈఓ అనిత దేవి**

**మరిపెడ,ఏప్రిల్ , 2(ప్రజాజ్యోతి):** గత నెల 21 నుండి ఆరంభమైన పదో తరగతి పరీక్షలు బుధవారం 02 తేదీతో ముగిశాయని, కేవలం ఒకేషనల్ (వృత్తి విద్య) కు సంబంధించిన పరీక్షలు మాత్రమే మిగిలి ఉన్నాయని,అవి కూడా కేవలం మోడల్ స్కూల్ మరిపెడ కేంద్రంగా జరుగుతాయని మరిపెడ అనిత దేవి తెలిపారు. 10వ తరగతి పరీక్షలు పూర్తి చేసిన పిల్లలు తదుపరి ఇంటర్మీడియట్ లో చేరడం కోసం సంసిద్ధులు కావాలని,తాము చేరాలనుకుంటున్న ఏదైనా ఇంటర్మిడియేట్ కు చెందిన బ్రిడ్జి కోర్సులు కానీ,కంప్యూటర్ ఆధారిత కోర్సులలో కానీ చేరి,ఈ వేసవి రెండు నెలల సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిపెడ మండలానికి అలాట్ అయిన 05 పరీక్షాకేంద్రాలలో మొత్తం840మంది విద్యార్థులకు గాను 839 మంది విద్యార్థులు అన్ని పరీక్షలకు హాజరు అయ్యారని,ఒక్కరు మాత్రమే గైర్హాజరు అయ్యారని తెలిపారు. ఈ పరీక్షలు దిగ్విజయంగా ముగియడానికి ఏర్పాట్లు చేసిన పరీక్షా కేంద్ర నిర్వాహకులకు, జిల్లా అధికారులకు,పరిశీలకులకు, ఇన్విజిలేటర్లకు, పరీక్ష రాసిన విద్యార్థులకు,వారిని సన్నద్ధం చేసిన ఉపాధ్యాయులకు మరియు తల్లిదండ్రులకు ఈ సందర్భంగా ఎంఈఓ జి.అనితాదేవి గారు కృతజ్ఞతలు తెలియజేశారు. 12




# సన్నబియ్యం పంపిణీ ప్రక్రియ సాఫీగా జరగాలి

**-మరిపెడ రెవిన్యూ ఇన్స్పెక్టర్ శరత్ చంద్ర**



**మరిపెడ,ఏప్రిల్ , 2(ప్రజాజ్యోతి):** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ ప్రక్రియ సాఫీగా జరగాలని మరిపెడ రెవిన్యూ ఇన్స్పెక్టర్ శరత్ చంద్ర డీలర్లకు సూచించారు. బుధవారం మరిపెడ మండలం వీరారం, భూక్యతండ రేషన్ దుకాణాలను ఆర్ఐ ముందుగా సందర్శించారు. కోటాకు అనుగుణంగా బియ్యం నిలువలపై ఆరా తీశారు. ఆయా దుకాణాల్లోని స్టాక్ రిజిస్టర్ల తనిఖీ చేసి,దానికి అనుగుణంగా బియ్యం స్టాక్ వివరాలను పరిశీలించారు. స్థానిక నాయకులు, డీలర్లతో కలిసి లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆర్ఐ మాట్లాడుతూ ఎలాంటి లోటు పాట్లకు తావు లేకుండా అర్హులైన ప్రతి కార్డుదారుడికి సన్నబియ్యం అందించాలన్నారు. ప్రభుత్వ అందిస్తున్న సన్న బియ్యం పథకాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆర్ఐ కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బొల్లం కొమరయ్య,ఏర్పుల లింగయ్య, రేషన్ డీలర్ బుర్ర యాదగిరి, నల్లాల వెంకన్న,వీఆర్ఏ వినయ్ పాల్గొన్నారు.

# ఎగ్ కార్ట్ ను ప్రారంభించిన ఎర్రబెల్లి రేణుకమ్మ



**వరంగల్ సిటీ,ఏప్రిల్ , 2(ప్రజాజ్యోతి):** పేద ప్రజలకు ఎర్రబెల్లి ప్రదీప్ రావు చారిటబుల్ ట్రస్ట్ అండగా ఉంటుందని ఎర్రబెల్లి ప్రదీప్ రావు సతీమణి రేణుకమ్మ అన్నారు. బీదలకు మరియు చిరు వ్యాపారాలకు అండగా నగరంలోని కరీమాబాద్ 39వ డివిజన్ చిన్న జంక్షన్ ప్రాంతంలో ఎర్రబెల్లి ప్రదీప్ రావు చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో అందించిన ఎగ్ కార్ట్ ను ప్రారంభించి మంచి వ్యాపారంతో ఎదగాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి కరీమాబాద్ మండల అధ్యక్షులు బోరిగం నాగరాజ్, బిజెపి జిల్లా కార్యదర్శి కర్నె రవీందర్, జిల్లా కౌన్సిల్ మెంబర్ ఆకుతోట రాజు, డివిజన్ ప్రధాన కార్యదర్శి రాదారపు మహేష్, ఇమ్మడిశెట్టి రాజు యూత్ నాయకులు మరియు స్థానిక మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శిల్పారామం కళావేదిక పైన పరంజ్యోతి బృందం నాట్యసమర్పణం



**నర్సంపేటఏప్రిల్ , 2(ప్రజాజ్యోతి):** ఉగాది ఉత్సవాలలో భాగంగామూడు రోజుల్లో జరుగుతున్న ఉత్సవాలలో మన నర్సంపేట పట్టణానికి చెందిన విద్యార్థిని విద్యార్థులు 50 మందికి పైగా శిల్పారామం మాదాపూర్ కళావేదిక పైన అద్భుతమైన నాట్య ప్రదర్శన కనబరిచారు, దీనికి అతిథులుగా శిల్పారామం ఆర్గనైజేషన్ కమిటీ పెద్దలు, పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీలో మాస్టర్స్ పూర్తి చేసుకున్న నాట్య గురువులు లలిత, చక్రవర్తి, అన్నపూర్ణ,స్నేహ, అతిథులుగా విచ్చేసి పిల్లలని అభినందించారు, గురువుగారైన పరంజ్యోతి, పిల్లలకి సంస్కృతిక సాంప్రదాయాలు అవసరమని నాట్య శిక్షణ మానసిక ఉత్తేజం కలిగిస్తుంది అని, అదేవిధంగా మన సనాతన సాంప్రదాయాన్ని పిల్లలకి మనం అందించాలని తెలియజేశారు.



## ఇందిరమ్మ ఇల్లు బేస్మెంట్ లెవెల్ పూర్తి చేసుకుంటే మొదటి విడత బిల్లు మంజూరు

**-ఎంపిడిఓ శంకర్ నాయక్**



**పర్వతగిరి,ఏప్రిల్ , 2(ప్రజాజ్యోతి):** మండలం లోని పైలెట్ ప్రాజెక్ట్ గా ఎంపికైన జమాల్ పురం గ్రామంలో బుధవారం రోజు కొన్ని ఇళ్లకు కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు జున్ను కనకయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునే లబ్ధిదారులకు ముగ్గు, భూమి పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఎంపిడిఓ శంకర్ నాయక్, ఎంపీఓ శ్రీనివాస్, గ్రామ కార్యదర్శి దివ్య ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గుపోసిన తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల లబ్జిదారులు త్వరగా బేస్ మెంట్ లేవల్ వరకు పూర్తి చేసుకుంటే వెంటనే మొదటి విడత బిల్లు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ కమిటీ సభ్యులు భైరబోయిన సదయ్య, కారింగుల కిషన్, లబ్ధిదారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సీతారాముల పంచలోహ విగ్రహాలను అందించిన జనగాం హరీష్ గౌడ్



**సంగెం,ఏప్రిల్ , 2(ప్రజాజ్యోతి):** మండలంలోని ఎలుగూరు రంగంపేట గ్రామంలోని దేవాలయానికి సితారాముల పంచలోహ విగ్రహాలను గ్రామ మాజీ ఎంపిటీసీ జనగాం పద్మ శ్రీనివాస్ గౌడ్ కుమారుడు హరీష్ గౌడ్ అందించి తనదైన శైలిలో భక్తిని చాటుకున్నాడు. శ్రీరామ నవమి ఉత్సవాలు మట్టి విగ్రహాలతో జరుగుతున్నప్పటికీ తన ఆలోచన ప్రకారం తన భక్తి భావజ్వాలన తో ఏప్పటికీ విగ్రహాలు ఉండే విధంగా తన భక్తికి అనుగుణంగా సీతారాముల పంచలోహ విగ్రహాలను బహుకరించడానికి నిర్ణయించుకొని బుధవారం రోజున స్వామి విగ్రహాలను గ్రామంలోని ఆంజనే యస్వామి దేవాలయానికి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో హనుమాన్ భక్తులు మడ్డి చేరాలు మాజీ ఎంపీటీసీ పద్మ శ్రీనివాస్ గౌడ్,మాజీ ఉపసర్పంచ్ భోగి రవి,శాబోత్ శంకరయ్య,గడ్డం రవి,మండల రాజు,బెజ్జంకి సురేందర్,రావుల సదానందం,జనగాం శశి,మాంగల్య మ్యాట్రిమోనీ సిబ్బంది పాల్గొన్నారు.

## సర్వాయి పాపన్న ఆశయ సాధనకు కృషి చేయాలి

**-అధ్యక్షులు రేఖ శ్రీనివాస్ గౌడ్**



**మరిపెడ ఏప్రిల్ , 2(ప్రజాజ్యోతి):** బహుజన రాజ్యాన్ని స్థాపించిన తొలి పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని,ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం గుండెపూడి గౌడ సంఘం అధ్యక్షులు రేఖ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. పాపన్న గౌడ్ 315 వర్ధంతి కార్యక్రమాన్నిబుధవారం గుండెపుడి గ్రామంలో ఘనంగానిర్వహించారు.సంఘం నాయకులు సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘనం గా నివాళులర్పించారు. పెద్ద గౌడ్ బోడపట్ల రవి,ప్రధాన కార్యదర్శి రేఖ ఉప్పలయ్య గౌడ్,యూత్ అధ్యక్షుడు బోడపట్ల చిరంజీవి,రేఖ ప్రవీణ్,కమిటీ సభ్యులు రేఖ వెంకన్న గౌడ్,రేఖ నరేష్,సోమగాని గణేష్,బయ్యు గణేష్,భయ్యా గణేష్ సోమగాని శీనుపాల్గొన్నారు.

# ఏజెన్సీలో పీసా చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి

**-ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్**



**వెంకటాపురం,ఏప్రిల్ , 2(ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ అతిథి గృహం ఆవరణలో బుధవారం ఆదివాసి సంక్షేమ పరిషత్ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ఆ సంఘం జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్ పాల్గొని మాట్లాడారు. ఏజెన్సీ ప్రాంతం లో 1996 స్వయం పాలన గ్రామసభ చట్టం స్వర్గీయ డాక్టర్ బి.డి శర్మ ఐఏఎస్ ఆలోచనతో రూపొందించబడిందని అన్నారు. ఏజెన్సీ ప్రాంతం లో ఆదివాసుల ఉపాధి అభివృద్ధి అవకాశాల కోసం ఏర్పాటు చేసిన గిరిజన ఇసుక సొసైటీల చాటున కొంతమంది రాజకీయ దళారులు గా,బినామీలుగా మారిపోయి ఆదివాసి చట్టాలను ఇసుకలో పాతేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో అధికార పార్టీ నాయకులు జిల్లా మంత్రి అండ దండలు పుష్కలంగా ఉన్నాయని మంత్రి అనుచరుల మంటూ ఏజెన్సీ లో హల్చల్ చేస్తూ భయభ్రాంతులకు గురిచేసి ఆదివాసి సంక్షేమ చట్టాలకు విఘాతం కలిగిస్తే ఊరుకునేది లేదని అన్నారు. గిరిజన ఇసుక సొసైటీల కొరకు ఏర్పాటు చేసిన పీసా గ్రామసభలు 242(డి) నిబంధనలు పాటించ లేదన్నారు. పిసా నిబంధనలు ఉల్లంఘించిన గిరిజన ఇసుక సొసైటీల గ్రామసభలను రద్దు చేసి మళ్లీ ఏర్పాటు చేయాలని కోరారు. పిసా చట్టం నిబంధనలను ఉల్లంఘించిన ఎంఎండీఒ,ఎంపీఒ,ప్రభుత్వ అధికారులను సస్పెండ్ చేయాలన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ప్రభుత్వ పథకాలు లబ్ధి పొందాలంటే అధికార పార్టీ నాయకుల హస్తం ఆశీస్సులు ఉండాలని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ వెంకటాపురం మండల అధ్యక్షులు తుర్సకృష్ణ బాబు,ఉపాధ్యక్షులు తాటి రాం బాబు,సందీప్,బొగ్గుల మల్లయ్య, గోపి,సమ్మయ్య పాల్గొన్నారు.

# హత్యకేసును చేదించిన పోలీసులు..8 మంది నిందితుల అరెస్ట్..!

**-పరారీలో గుండేటి కార్తిక్..**
**-2 బైకులు 1 ఆటో 5 మొబైల్ ఫోన్లు స్వాధీన పరుచుకున్న పోలీసులు**
**-పర్వతగిరి సిఐ బి.రాజగోపాల్ ఎస్సై ఎల్.నరేష్ ను అభినందించిన మామునూర్ ఏసీపీ తిరుపతి**




**సంగెం,ఏప్రిల్ , 2(ప్రజాజ్యోతి):** మండలంలోని గవిచర్ల గ్రామంలో ఉగాది పండుగ రోజున గుండా బ్రహ్మయ్య జాతర ఉత్సవాలు జరుగుతుండగా అక్కడికి కుంటపల్లి గ్రామానికి చెందిన చిర్ర బన్నీ తండ్రి రాజు,21 సంవత్సరాలు. ఆదివారం రోజున తన స్నేహితులతో కలిసి జాతరకు రాగా అక్కడ చిర బన్నీ సిగారేట్ తాగుతూ ఉండగా అక్కడే ఉన్న వేల్పుల సిద్దు,21 సంవత్సరాలు వాసన వస్తుందని,పక్కకు పొమ్మనగా బన్ని వెళ్ళిపోయాడు. మళ్ళి కొద్దిసేపు అయినాక తిరిగి వచ్చి ఇద్దరు గోడవ పడ్డారు. కోపం పెంచుకున్న సిద్దు అతని బందువులు అయినా గుండేటి సునీల్,30 సంవత్సరాలు,గుండేటి మహేం దర్,30 సంవత్సరాలు,గుండేటి కోమ్మాలు,62 సంవత్సరాలు ,గుండేటి కార్తిక్(పరారిలో ఉన్నా డు). గుండేటి రాజు,43 సంవత్స రాలు,మెట్టుపల్లి భరత్ ,27 సంవత్స రాలు,గుండేటీ రాజకుమార్,24 సంవత్స రాలు,మెట్టుపల్లి చిన్న భరత్,23 సంవత్సరాలు లను ఫోన్ చేసి పిలిపించారు. గుండేటి సునీల్ మా అల్లున్ని తో గొడవ పడుతవరా అని అంటూ..మహేం దర్,కొమ్మ లు కార్తీక్ లు బన్ని మేడ పై డొక్కలో చాతి పై కొట్టగా కింద పడటంతో కొమ్మాలు పొత్తి కడుపులో తన్ని నాడు. ఆ సమయములో గుండేటి రాజు,43 సంవత్స రాలు,మెట్టుపల్లి భరత్ 27 సంవత్సరాలు,గుండెటి రాజకుమార్,24 సంవత్స రాలు,మెట్టుపల్లి చిన్న దరత్,23 సంవత్సరాలు అను వారు చిర్ర బన్నీ అన్నను అతని స్నేహితులను అనగాబట్టి,విచక్షణ రహితంగా కొట్టడం,తన్నడం వల న చిర బన్నీ మృతి చెందినాడు. మృతుని అన్న చిర్ర శివ ఇచ్చిన దరఖాస్తు మేరకు ఎఫ్ఐఆర్ నమోదు చేసి బుధవారం రోజున నమ్మ దగిన సమాచారం మేరకు పర్వత గిరి మండలంలోని శ్రీనగర్ క్లాస్ రోడ్ వద్ద గల మామిడి తోట వద్ద 08 మంది నిందితులని పోలీసులు పట్టుకొని వారి వద్ద నుండి ఒక ఆటో,రెండు మోటార్ సైకిల్ ఐదు సెల్ ఫోన్స్ స్వాదినం చేసుకోవడం జరిగినదని,ప్రస్తుతం కార్తిక్ పరారిలో ఉన్నట్లు కార్తిక్ దొరకగానే రిమాండ్ కు తరలిస్తామని తెలిపారు. ఈ 8మంధిని గురువారం రోజున రిమాండ్ పంపించ డం జరుగుతుందని ఏసిపి తిరుపతి పత్రిక సమావేశంలొ తెలిపారు. ఈ కేసును అనాతికాలం లొ చెందించిన పర్వతగిరి సిఐ బి.రాజగోపాల్, సంగెం ఎస్సై ఎల్.నరేష్ ను అభినందించారు.

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ వర్ధంతి



**టేకుమట్ల, ఏప్రిల్ , 2(ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలో మరియు.వెలిశాల గ్రామం లో,అలాగే వివిధ.గ్రామాలలో సర్దార్ సర్వాయి పాపన్న 315 వ వర్ధంతిని పురస్కరించుకొని గౌడ కులస్తులంతా ఘనంగా వర్ధంతి వేడుకలుజరుపుకున్నారు. 20 ఏళ్ల వయసు లోనే దోపిడి పాలనపై తిరుగుబాటుకు తెరలేపిన యువ కెరటం సబ్బండ వర్గాలను సంఘటితం చేసి పోరాటం నేర్పిన పెత్తందారుల పాలిట సింహ స్వప్నం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అగ్రవర్ణ ఆధిపత్య కోరల నడుమ వివక్షతతో కొట్టుమిట్టాడుతున్న పడి లేచిన యువ కెరటముల గౌడ జాతి నేడు అన్ని రంగాల్లో అరుదైన స్థానంలో ఉండేలా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఘన కీర్తిని ప్రపంచానికి తెలిసేలా ఎదగడం మన గౌడ జాతికి గర్వకారణమన్నారు పాపన్న గౌడ్ ఆశయాల సాధనకై అందరం ఒకటై ముందుకు నడిచేలా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమం లో మండల గౌడ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు నేరెళ్ల రామకృష్ణగౌడ్.కోటగిరి సతీష్ గౌడ్,కత్తి సంపత్ గౌడ్,గునిగంటి మహేందర్ గౌడ్,గొల్లెపెల్లి సంతోష్ గౌడ్,బండి శ్రీనివాస్ గౌడ్,భూగోని సురేష్ గౌడ్,శంకర్ గౌడ్, బండి రవి గౌడ్,పైడిపల్లి కిరణ్ గౌడ్, పైడిపల్లి రాజయ్య గౌడ్,బండి సాంబశివుడు గౌడ్,బండి కరంచంద్ గౌడ్,పల్లెర్ల పోచాలు గౌడ్,రాపర్తి కొమురయ్య గౌడ్,నేరల రమేష్ గౌడ్ బండి రఘుపతి గౌడ్ బొల్లి కొండ రాజయ్య గౌడ్.మేడిపల్లి. శ్రీనివాసు గౌడ్,పెరుమళ్ళ కాంతి గౌడ్,కొయ్యల చిరంజీవి గౌడ్,రాము గౌడ్,శ్రీకాంత్ గౌడ్, రాజమొగిలి కిరణ్ రావు,శివ సర్వోత్తమ్. తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఆర్ఎస్ 25 శాతం రాయితీ గడువు పెంపు



GOVERNMENT OF TELANGANA
ABSTRACT

MUNICIPAL ADMINISTRATION & URBAN DEVELOPMENT (PLG.III) DEPARTMENT

3. These orders shall come into force with immediate effect.
4. The Concerned Departments shall take necessary action accordingly.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA)

PRINCIPAL SECRETARY TO GOVERNMENT

**జనగామ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ , 2(ప్రజాజ్యోతి):** లేఅవుట్ క్రమబద్ధీకరణ పథకం (ఎల్ఆర్ఎస్) లో 25 శాతం రాయితీని ఏప్రిల్ 30 వరకు కొనసాగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసిందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఒక ప్రకటనలో తెలిపారు. మార్చి 31 వరకు ఎల్ఆర్ఎస్ కు 25 శాతం రాయితీని ప్రకటించిన ప్రభుత్వం గడువు ముగియడంతో అదనంగా ఏప్రిల్ 30 వరకు ఎల్ఆర్ఎస్ పై 25 శాతం రాయితీని కొనసాగిస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. దరఖాస్తుదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ కోరారు.

## సన్నబియ్యం పంపిని కార్యక్రమాన్ని ప్రారంభించిన చిట్యాల మార్కెట్ కమిటీ డైరెక్టర్ లింగంపల్లి కిరణ్ రావు



**టేకుమట్ల ఏప్రిల్ , 2(ప్రజాజ్యోతి):** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకాన్ని మండలంలోని సుబ్బక్కపల్లె గ్రామంలో చిట్యాల మార్కెట్ కమిటీ డైరెక్టర్ లింగంపెల్లి కిరణ్ రావు బుధవారం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. నంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చినహామీలన్నింటినీ అమలు చేస్తూ రాష్ట్ర అభివృద్ధి కోసం, పేదల సంక్షేమం కోసం అనేక సంక్షేమకార్యక్రమాలను తీసుకొచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తున్నాడు . పేదవారి ఆకలి తీర్చడం కోసం సన్నబియ్యంఅందించాలనె సంకల్పంతో సీఎం రేవంత్ రెడ్డి ఈపథకానికి శ్రీకారం చుట్టారనిఅలాగే మహిళలకునిరు ద్యోగులకు,రైతులకు, కూలీ లకు ఎన్నో పథకాలను తీసుకొచ్చిఆదు కుంటున్న ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వానిది ఆని అన్నారు. మనని యోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు గెలిచి 15నెలలుగడిచిన కాలంలోఅనేక అభివృద్ధికార్యక్రమాలనుకోట్లాదిరూపాయలనుతీసుకువచ్చి అభివృద్ధి చేస్తున్నాడు. రోజుకు 18గంటలు అహర్నిశలు కష్టపడుతూ అభివృది ధ లోదూసుకు పోతున్నారు. ఈరాష్ట్రం ప్రభుత్వం ఎస్సీ,ఎస్టీ,బీసీమైనార్టీలకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలుచేస్తున్నారు. రాబోయేరోజులలో ఇంకెన్నోపథ కాలుతీసుకొచ్చి పేదలను అదుకునే దిశగా కృషిచేస్తున్నారు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాచమల్ల కళావతి సంపత్,గ్రామ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బొడ్డు కుమార్,నల్ల సారయ్య,లింగంపల్లి బాపూరావు, సముద్రాల రాజయ్య, సుంకరి రాజయ్య, క్యాతరాజు శ్రీనివాస్,మొగులోజు రామలింగం మరియు రేషన్ షాప్ డీలర్ ఆనందపు లావణ్య రాజేందర్,పాల్గొన్నారు.

## జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న పేరు పెట్టాలి



**స్టేషన్ ఘనపూర్, నియోజకవర్గ రిపోర్టర్ ఏప్రిల్ , 2(ప్రజాజ్యోతి):** జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న పేరు పెట్టాలని గౌడ సంఘం అధ్యక్షుడు బొంగోని యాదగిరి గౌడ్, గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర కార్యదర్శి ఐలోని సుధాకర్ గౌడ్, సానాది రాజు అన్నారు. మండలంలోని తాటికొండ గ్రామంలో బహుజన వీరుడు, స్వరాజ్య పాలకుడు గౌడ కుల ముద్దుబిడ్డ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి, చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించిన అనంతరం గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర కార్యదర్శి ఐలోని సుధాకర్ గౌడ్, గౌడ సంఘం అధ్యక్షుడు బొంగోని యాదగిరి మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పాలించిన తాటికొండ ఖిలాగుట్టను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమం లో గ్రామపంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, కారోబార్ ఎండి సలీం, నాయకులు సానాది రాజు, ఐలోని మల్లేశం గౌడ్, పండగ భద్రయ్య, రత్నాకర్ రెడ్డి, సిద్దుల సుదర్శన్, ఎడమ కట్టమల్లు, కుసుమ రమేష్, మారపాక నాగరాజు, కుసుమ వెంకటేశ్వర్లు, మడూరి వెంకటయ్య, అక్కెనపల్లి సత్యం, గణపురం రాజేందర్, చొక్కం రాములు, ఎండి గాయస్, నూనె ముంతల నరసయ్య, దుబ్బాక రామ్మూర్తి, మగ్గం కృష్ణమూర్తి, రాపాక చంద్రయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 315 వర్ధంతి వేడుకలు



**గణపురం ఏప్రిల్ , 2 (ప్రజాజ్యోతి):** గణపురం మండల కేంద్రంలోని కల్లుగీత కార్మిక సొసైటీ ఆవరణలో సంఘం అధ్యక్షుడు మాదాసు రవి గౌడ్ అధ్యక్షతన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315 వర్ధంతి వేడుకలు బుధవారం చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కేజీ కే ఎస్ జిల్లా అధ్యక్షుడు బత్తిని శివశంకర్ గౌడ్ మాజీ సర్పంచ్ లు నారగాని దేవేందర్ గౌడ్ మోటపోతుల శివశంకర్ గౌడ్ గౌడ సంఘం జిల్లా నాయకులు ల్యాదళ్ల సమ్మయ్య గౌడ్ గుర్రం తిరుపతి గౌడ్ మాజీ అధ్యక్షులు అరెల్లి రాజు, గుర్రం సురేష్ గడ్డమీది రవీందర్, మదాసు అర్జున్ గౌడ్ మార్క మొగిలి గౌడ్ పాలకవర్గ ఉపాధ్యక్షులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుడు సాయన్న సేవలు మరువలేనివి

**- బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మోతె కరుణాకర్ రెడ్డి**

**గణపురం ఏప్రిల్ , 2(ప్రజాజ్యోతి):** తెలంగాణ ఉద్యమకారుడు, దివంగత ముక్కెర సాయన్న గౌడ్ సేవలు మరువలేనివని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మోతె కరుణాకర్ రెడ్డి అన్నారు. ముక్కెర సాయిలు గౌడ్ ప్రథమ వర్ధంతి కార్యక్రమం బుధవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మండల బీఆర్ఎస్ నాయకులు హాజరై సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ 23 ఏండ్లు సాయన్న బీఆర్ఎస్ పార్టీకి ఎనలేని సేవలు అందించారన్నారు. పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ ఇటు పార్టీ శ్రేణులు, అటు ప్రజల గుండెల్లో అలుపెరగని ఉద్యమ నాయకుడిగా తనదైన ముద్ర వేసున్నారన్నారు. భౌతికంగా సాయన్న మన మధ్య లేకపోయినా ఎప్పుడూ మన మనస్సులోనే ఉంటారని అన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు బైరగాని కుమారస్వామి గౌడ్, భూపాలపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పోలసాని లక్ష్మీ నరసింహరావు, పీఏసీఎస్ మాజీ చైర్మన్ పోరెడ్డి పుర్ణ చంద్రారెడ్డి, డాక్టర్ జన్నయ్య, కసిరెడ్డి వెంకటరమణారెడ్డి, కట్ల శంకరయ్య, పులిగిల్ల సమ్మయ్య, బత్తిని శివ శంకర్ గౌడ్, తంగెళ్లపెల్లి వెంకట్ చారి, ఈర్ల రాజు, ఆలూరి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



**టేకుమట్ల ఏప్రిల్ , 2(ప్రజాజ్యోతి):** మండలంలోని రామకృష్ణాపూర్(టి) గ్రామానికి చెందిన మోకిడి పూలమ్మ ఇటీవల లారీ యాక్సిడెంట్ లో చనిపోవడం జరిగింది మృతురాలి కుమారుని పదవ తరగతి స్నేహితులు మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి 20 వెయ్యిల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. స్నేహితులు మాట్లాడుతూ,తన స్నేహితుడి తల్లి మృతి చెందడంబాధాకరమనివికలాంగురాలైన స్నేహితుని చెల్లికి ముందు ముందు తమ వంతుసహాయసహకారాలు అందిస్తామని మిత్రులు భరోసా కల్పించారు.

## ఆర్యవైశ్యమహాసభ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ




**వరంగల్ సిటీ, ఏప్రిల్ , 2(ప్రజాజ్యోతి):** నగరంలోని పాత బీట్ బజార్లో ఆర్యవైశ్య మహాసభ వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో జిల్లా ఆఫీసు వద్ద ప్రజలకు మజ్జిగ పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఆర్యవైశ్య మహాసభ వరంగల్ జిల్లా అధ్యక్షులు దుబ్బ శ్రీనివాస్ ప్రారంభించడం జరిగింది. దాతల సహకారంతో ఆర్యవైశ్య సంఘ అనుబంధ సంఘాలు వాసవి సేవాదళ్ మరియు మహిళా సంఘం యువజన సంఘం ఆధ్వర్యంలో గత ఐదు సంవత్సరాలుగా మజ్జిగ, పులిహోర అరటిపళ్ళు, పంపిణీ చేపట్టడం జరుగుతుంది. బుధవారం నుండి వేసవికాలం వెళ్లేంతవరకు వరకు లక్ష మందికి తగ్గకుండా మజ్జిగ పంపిణీ చేయడం జరుగుతుంది. మరియు ప్రతినెల మూడు దాపాలుగా అన్నదాన కార్యక్రమాలు చేపడుతూ పేద ప్రజలు మరియు హమాలీలు ఆటో గుమస్తా అనేక రంగాల్లో పనిచేసే కార్మికులు వ్యాపారులు నలుమూలల నుండి నుంచి కార్మికులు వివిధ ప్రాంతాల నుండి పనులు నిమిత్తం వచ్చిపోయే వారికి ఈ కార్యక్రమాల వల్ల ఎంతో మందికి ఆకలి మరియు దాహార్తితీర్చడంలో ముందున్నది ఆర్యవైశ్య సంఘం. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గార్లపాటి నాగేంద్రబాబు, కోశాధికారి గందె శ్రీనివాస్ గుప్తా, మరియు రాష్ట్ర కార్యదర్శి వంగేటి అశోక్ కుమార్, మరియు వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సెక్రటరీ గార్లపాటి శ్రీనివాస్, రాజకీయ విభాగం చైర్మన్ పొట్టి శ్రీనివాస్ మహిళా విభాగం అధ్యక్షురాలు చొల్లేటి కళావతి, ప్రధాన కార్యదర్శి గార్లపాటి శ్రీలత, కోశాధికారి రాజమణి, అడ్మినిస్ట్రేషన్ సెక్రటరీ సుప్రియ, వారి కమిటీ సభ్యులు ఉపాధ్యక్షులు ఓలం. సదాశివుడు, అల్లాడి బద్రి, సామ అశోక్, శ్రీరామ్ రవీందర్ శ్రీరామ్ శ్రీనివాస్, యాద రవికుమార్ అనంతల వేణు,యాద గణేష్, ప్రధాన కార్యదర్శి రేపాల హరి, పాల మురళి, అధ్యక్షుడు రఘు, కార్యదర్శి సొల్లేటి కిషన్, మజ్జిగ పంపిణీ కార్యక్రమం ఇన్చార్జి మరియు కార్యదర్శి చిన్నాల సురేష్, శివ లతో పాటు అనేక ఆర్యవైశ్య ప్రముఖులు అన్ని విభాగాల పిఎస్ టి లు కమిటీ సభ్యులు మరియు ఉపాధ్యక్షులు సంఘంలో వివిధ హొదాలో పనిచేసే పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

## గాంధీ నగర్ లో విద్యుత్ అంతరాయం



**గణపురం ఏప్రిల్ , 2(ప్రజాజ్యోతి):** 03.04.2025 గురువారం రోజున 11కేవీ గాంధీనగర్ ఫీడర్ లో విద్యుత్ లైన్ మరమత్తులు చెట్ల కొమ్మలు తొలగించే కార్యక్రమం జరుగుతున్నాయి, కావున ఉదయం 08:00 గంటల నుండి మధ్యానం 12:00 గంటల వరకు విద్యుత్ అంతరాయం జరుగుతుందని గణపురం మండల విద్యుత్ ఏఈ వెంకటరమణ తెలిపారు కావున అట్టి ఫిడర్ పరిది లోని విద్యుత్ వినియోగ దారులు సహకరించగలరని కోరారు.

## సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ త్యాగాలు,పోరాటాలు అందరికీ ఆదర్శం

-ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి



**పాలకుర్తి ఏప్రిల్ , 2(ప్రజాజ్యోతి):**
సర్దార్ సర్వాయి పాపన్న త్యాగాలు, పోరాటాలు తెలుగు ప్రజల అందరికీ ఆదర్శమని ఎమ్మెల్యే మామిడాల అసోసిని రెడ్డి తెలిపారు. మండల కేంద్రం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వ హించారు. అనంతరం వారి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ తెలుగు ప్రజల గర్వించదగ్గ వీరుడని,వారి త్యాగాలు, పోరాట అందరికీ ఆదర్శమని తెలిపారు. ప్రజల హక్కుల కోసం పోరాడిన గొప్ప యోధుడిగా చరిత్రలో నిలి చారన్నారు. పాపన్న స్ఫూర్తి, ధైర్యం, నిబద్ధత, న్యాయ పోరాటం వంటి విలువలను నేర్పుతుందని తెలిపారు . రాష్ట్ర ప్రభుత్వం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సేవలను గుర్తించి,వారిని చరిత్రలో నిలిచేలా ఎన్నో కార్యక్రమాలు చేస్తుందన్నారు. యువత పాపన్న జీవితన్ని ఆదర్శంగా తీసుకొని, సమాజానికి ఉపయోగపడే సమాజ సేవ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, మూల వెంకన్న,మొలుగూరి యాకయ్య,నలమాస రమేష్, మాజీ జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండి మదర్, శ్రీనివాస్, ప్రజా ప్రతి నిధులు,గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు. 25

## పుట్టినరోజు వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే



**గణపురం,ఏప్రిల్ , 2(ప్రజాజ్యోతి):**
జయశంకర్ భూపాలపల్లిజిల్లా గణపురం మండలం కొండంపల్లి గ్రామానికి చెందిన జిల్లా రైతు నాయకుడు సుంకరి సుధాకర్ రెడ్డి కుమారుడు సుంకరి ప్రసాద్ రెడ్డి గౌతమి ల కుమారుని మొదటి పుట్టినరోజు కార్యక్రమం లో పాల్గొని శివఅద్విత్ రెడ్డి ని ఆశీర్వదించిన భూపాలపల్లి ఎం ఎల్ ఏ గండ్ర సత్యనారాయణ రావు. వారి వెంట గణపురం మండల కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు అందరూ పాల్గొన్నారు45

## జన్మదిన వేడుకలలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన ఎస్. ఆర్. ఆర్ ఫౌండేషన్ సభ్యులు



**రాయపర్తి , ఏప్రిల్ , 2(ప్రజాజ్యోతి):**
రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు బుధవారం రాయపర్తి మండల కేంద్రంలోబి. ఆర్. ఎస్ పార్టీ ముఖ్య నాయకులు ఎండీ . కాజా కూతురు జన్మదిన వేడుకలలో పాల్గొని, చిన్నారి ని ఆశీర్వదించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపినఎస్. అర్. అర్. ఫౌండేషన్ చైర్మన్, బి. ఆర్. ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి సహాయం తో వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందించిన ఎస్. అర్. అర్. ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, ఎస్. అర్. అర్. ఫౌండేషన్ ప్రతినిధులు గజావెల్లి ప్రసాద్ స్థానిక మాజీ సర్పంచ్ గారే నర్సయ్య మాజీ ఎం.పీ.టీ.సీ ఐత రామ్ చందర్, చందు రామ్,పార్టీ ముఖ్య నాయకులు గబ్బేట యాకయ్య, గుడ్ల గురునాథం, చిన్నల ఉప్పలయ్య, చందు సతీష్, ఉబ్బని సింహాద్రి, మైస వెంకటేశం, కిషోర్, ఐత రవి, పిరని రాజు, అశోక్, పిరని రవీందర్, గారే నరేష్, పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ పరిరక్షణ ప్రతి పౌరుని బాధ్యత

-పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి.

వేలాదిగా తరలు వచ్చిన పార్టీ కార్యకర్తలు, ప్రజలు.



**రాయపర్తి, ఏప్రిల్ 2, ప్రజాజ్యోతి.**
గ్రామస్థులతో ప్రతిజ్ఞ చేయించిన పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశ ప్రజలందరూ భారత రాజ్యాంగ పరిరక్షణలో భాగస్వాములు కావాలి. భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడి పై ఉంది. ఈ ఉద్దేశ్యం తో, ఏ.ఐ.సీ.సీ మరియు పీ.సీ.సీ ఆదేశాల మేరకు బుధవారం రాయపర్తి మండలం కాట్రపల్లి గ్రామం నుండి బురహాన్ పల్లి గ్రామం వరకు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్" రాజ్యాంగ పరిరక్షణ సన్నాహ సమావేశం మరియు పాదయాత్ర కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని పాలకుర్తి శాసనసభ్యురాలు యశశ్విని రెడ్డి మరియు వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. పాదయాత్ర కాట్రపల్లి గ్రామం నుండి భురహాన్ పల్లి వరకు కొనసాగగా, ప్రజలు, మహిళలు కోలాట నృత్యాలతో ఘన స్వాగతం పలికారు. కిలోమీటర్ల మేర సాగిన ఈ పాదయాత్ర "భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకుందాం, దేశాన్ని పరిరక్షించుకుందాం" అనే నినాదాలతో విజయవంతంగా ముగి సింది. ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగ అమలుకు 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భం గా, పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అంబేద్కర్‌ను అవమానించే విధంగా చేసిన వ్యాఖ్యల కు నిరసనగా "జై బాపు, జై భీమ్" నిర్వహిస్తున్నామని తెలియజేశారు. రాష్ట్రం లో అధికారం లోకి వచ్చిన నాటి నుంచి చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను కార్యకర్తలు ప్రజలకు తెలియజేయా లన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయాన్ని సాధించేందుకు రాజ్యాంగ పరిరక్షణ కార్యక్ర

## ప్రతి రేషన్ షాపుల్లో మోదీ ఫోటో పెట్టాలి

**సంగెం,ఏప్రిల్ , 2(ప్రజాజ్యోతి):**
రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన సన్నబియ్యం పథకంలోని మెజార్టీ ఖర్చు కేంద్ర ప్రభుత్వమే బరిస్తోందని సంగెం మండల బీజేపీ అధ్యక్షులు డి. చంద్రమౌళి(సియం) అన్నారు. బుధవారం రోజున మండలంలోని నల్లబెల్లి గ్రామంలో బిజెపి మండల అధ్యక్షులు డి. చంద్రమౌళి ఆధ్వర్యంలో ప్రజలకు సన్నబియ్యం ఎవరు ఇస్తున్నారో తెలియచేస్తూ సన్నబియ్యం పంపిణి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రమౌళి మాట్లాడుతూ.. గరీబ్ కళ్యాణ అన్న యోజన పథకం ద్వారా ఆహారం పౌష్టిక సమాజం ప్రతి పేదవాడికి కడుపు నింపే విధంగా కేంద్ర ప్రభుత్వ



సహకారాలతో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పతకంలో భాగంగా ప్రతి ఒక్క వ్యక్తికి 6 కిలోల సన్నబియ్యం పథకంలో 5 కిలోల బియ్యం కేంద్రప్రభుత్వం 1 కిలో బియ్యం రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్నారని అన్నారు. కరోనా సమయం నుండి 2028 వరకు కేంద్ర ప్రభుత్వం భారతదేశ వ్యాప్తంగా ప్రతి వ్యక్తికి 5 కిలోలు ఉచితంగా ఇస్తుందని దీనికి రాష్ట్రప్రభుత్వం అదనంగా ఒక వ్యక్తికి ఒక కిలో ఇస్తూ మొత్తం మేమే ఇస్తున్నట్టు రాష్ట్ర ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటున్నదని తెలిపారు. అందుకోసమే లబ్ధిదారులకు తెలియజేసే విధంగా రేషన్ షాప్ వద్ద నరేంద్రమోదీ ఫ్లెక్సీ ఏర్పాటు చేయడం జరిగిందని,ప్రతి రేషన్ షాప్ డీలర్లు రేషన్ షాప్ ల వద్ద నరేంద్ర మోడీ ఫోటో పెట్టేలా చొరవ తీసుకోవాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో నల్లబెల్లి బుత్ అధ్యక్షులు చిర్ర బాబు,నాయకులు శ్రీనివాస్,వెంకన్న ,రాజు, సాయికుమార్,రాజుపాల్గొన్నారు3

## యూనివర్సిటీ భూముల అమ్మకాన్ని వెనక్కి తీసుకోవాలి

బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ

**శాయంపేట ఏప్రిల్ , 2(ప్రజాజ్యోతి):**
హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల అమ్మకాన్ని వెనక్కి తీసుకోవాలని భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ అన్నారు. వారి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సిగ్గుండాలని ఏమాత్రం సిగ్గున్న వెంటనే హెచ్సీయూ భూములు అమ్మకాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. 6 గ్యారంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఇప్పుడు విద్యార్థుల యూనివర్సిటీ భూమయిలను అమ్మకానికి పెడుతూ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నాడని రాబోయే కాలంలో విద్యార్థులు ప్రజల చేతుల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని బొంద పెట్టడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు మైలారం గ్రామం మాజీ సర్పంచ్ అరికెళ్ల ప్రసాద్ కూతాటి రమేష్ బిఆర్ఎస్ యూత్ జిల్లా నాయకులు పెద్దిరెడ్డి కృష్ణారెడ్డి బిఆర్ఎస్వి జిల్లా నాయకులు అరికిల్ల వెంకట్ తట్ల సాయి ధైనంపల్లి రాజేష్ శశి మెండు నితిన్ తదితరులు పాల్గొన్నారు.



## వృద్ధురాలని నమ్మించి మూడు లక్షలు కాజేసిన కేటుగాడు



**వర్ధన్నపేట ఏప్రిల్ , 2 (ప్రజాజ్యోతి):**
వృద్ధురాలిని నమ్మించి మూడు లక్షలు కాజేసిన కేటుగాడు. వర్ధన్నపేట ఎస్ బిఐ బ్యాంకులో మూడు లక్షలు డ్రా చేసి బయటకు వచ్చిన వృద్ధురాలు మాట మాట కలిపి బండి పై దిగబెడతానని తీసుకెళ్లి వృద్ధురాలి దగ్గర ఉన్న 3 లక్షల రూ కాజేసిన దుండగుడు. వర్ధన్నపేట కు చెందిన నందనం భారతమ్మ ఫిర్యాదుతో పోలీసుల గాలింపు చర్యలు చేపట్టారు...

# తల్లి,తండ్రి లేక అనాథలుగా మారిన పిల్లలు

-75 సంవత్సరాల్లో కుటుంబాన్ని పోషిస్తుంది...
-కూతురు చనిపోవడంతో పిల్లల బాధ్యత చూస్తుంది.
-ఫించన్ డబ్బులతో కుటుంబాన్ని నెట్టుకొస్తున్న చిలకమ్మా...
-కుటుంబాన్ని ఆదుకోవాలంటూ
కోరుతున్న చిలకమ్మా, గ్రామస్తులు...



**కోడకండ్ల రూరల్,ఏప్రిల్ , 2 (ప్రజాజ్యోతి):** ల పిల్లలకు రెక్కలు వచ్చేవరకు తల్లిదండ్రులిచ్చే భరోసా ఎనలేనిది. తల్లిదండ్రుల ప్రేమ, ఆప్యాయత పిల్లల్లో ఎన్ని కష్టాలనైనా ఎదుర్కోగలమన్న ఆత్మవిశ్వాసాన్ని కలిగిస్తుంది. చిన్నప్పటి నుంచీ అల్లారుముద్దుగా పెంచిన తల్లిదండ్రులు.. పిల్లల బాధ్యతలేవీ తీరకుండానే తండ్రి వదిలేస్తే,తల్లి కన్నుమూస్తే, ఆ బిడ్డలకు ఆసరా ఎలా? పిన్న వయసులోనే అమ్మానాన్నలు దూరమైతే ఆ పిల్లల మానసికవ్యధ తీర్చేదెవరు? అవసరాలు తీర్చేదెవరు? మంచి భవిష్యత్తు, సంతోషకరమైన జీవితంపై ఆ కుటుంబాలు కన్న కలలు కల్లలయ్యాయి. పిల్లల ఆశల పునాదులన్నీ ఒక్కసారిగా కూలిపోయాయి. ఇలా అనాథలైన పిల్లల పరిస్థితిపై ప్రజా జ్యోతి ప్రత్యేక కథనం.జనగామ జిల్లా కోడకండ్ల మండలంలోని పెద్దాబాయ్ తండా గ్రామానికి చెందిన గుగులోతు చిలకమ్మ కు ఒక కొడుకు ఐదుగురు కూతుర్లు ఉన్నారు.వీరిది చాలా పెదా కుటుంబం.రెక్కాడితే కానీ డొక్కడి పరిస్థితి.వీరందరు పుట్టుకతో మూగవారు (మాటలురావు). పెద్దకూతురు లలితకు,రెండో కూతురు కు పెళ్ళీలు అయ్యాయి.మిగతా వారికి పెళ్లీడు వచ్చిన పేదరికం వల్ల పెళ్లిళ్ళు చెయ్యలేక పోయేంది చిలకమ్మా.అయితే పెద్ద కూతురు లలిత(ముగా)కు వివాహం అయ్యి 20సంవత్సరాలు అవుతుంది.లలితకు ఇద్దరు ఆడపిల్లలు వర్ష (8),శిరీష (6)లు ఉన్నారు.అయితే ఆడపిల్లలు పుట్టారనే కారణంతో లలిత భర్త లలితను వదిలేసి వెళ్ళిపోయాడు.అప్పటి నుంచి తల్లి లలిత పిల్లలను రెక్కల కష్టంతో సాదుకుంటుంది.భర్త పిల్లలను,భార్య లలిత ను వదిలేసి పోయిన కొన్ని రోజులకు లలిత తన ఇద్దరు ఆడపిల్లలు తో తల్లిగారింటికి వచ్చింది .అల్లారుముద్దుగా పిల్లలకు చూసుకుంటూ కూలీనాలీ చేసుకొని పిల్లలకు చూసుకుంటున్న సమయంలో కాలం కన్నెర్ర చేసింది. అభం శుభం తెలియని ఆ పసి పిల్లలకు అనాథ చేసి కొద్ది రోజుల క్రితం లలిత చనిపోయింది.తల్లి చనిపోవడంతో ఆ ఇద్దరు ఆడపిల్లలు కన్నీరుమున్నీరు అవుతూ దిక్కుతోచని పక్షిలా అయిపోయారు.అమ్మ గుర్తుకు వస్తుందని రోజు ఏడుస్తూ ఉన్నారు ఆ పిల్లలు.చిన్నప్పుడే తండ్రి వదిలేసి,తల్లి చనిపోవడంతో ఎటు పోవాలో తెలియని స్థితిలో ఉన్నారు ఆ పిల్లలు.తల్లి చనిపోయిన కానుంచి ఈ పిల్లల ఆలనాపాలనా అంత చిలకమ్మా (75)( ఆ అడ పిల్లల కు అమ్మమ్మ) వయసులో వాళ్ళను ఫించన్ కి వచ్చిన డబ్బులతో రోజులు గడుపుతున్నారు.రెండో కూతురు కి పెళ్ళై ఇద్దరు కొడుకులు ఉన్నారు.ఈమెకు కూడా మూగ అన్న కారణంతో భర్త వదిలేయ్యడంతో ఇద్దరు పిల్లలతో తల్లిగారింట్లోనే ఉంటుంది.మిగతా అడ పిల్లలకు పెళ్లిళ్ళు కాలేదు, కొడుకుకు పెళ్లి కాలేదు.పరాదాలు లు వేసుకొని ఓ చిన్న ఇంట్లో అంటూ పేదరికంలో మగ్గుతున్న ఈ కుటుంబంలో పెళ్లీడుకొచ్చిన ఆడపిల్లలకు పెళ్ళికాక ఇంట్లో ఉండడం చూసి ఈ ముసలి వయసులో ఇంతమంది ని పోషించడం కష్టంగా మారిందని చిలకమ్మా రోదిస్తుంది.మా కూతురు లలిత ఇద్దరు ఆడపిల్లలను ఎవరైనా దాతాలు,సంబంధిత అధికారులు ,ప్రజా ప్రతినిధులు ఆదుకోవాలని చిలకమ్మా కోరుతుంది.అధికారులు,ప్రజా ప్రతినిధులు స్పందించి ఉండడానికి ఒక ఇల్లు,కుటుంబానికి భరోసా,పిల్లల భవిష్యత్తుకు దారి చూపించాలనీ చిలకమ్మాతో పాటు గ్రామస్తులు కోరుకుంటున్నారు.

## రామాలయానికి ఐదు కిలోల గంటను అప్పగించిన పోకల శంకర్ దంపతులు




**పర్వతగిరి, ఏప్రిల్ , 2 (ప్రజాజ్యోతి):** మండలంలోని వడ్లకొండ గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ నూతన నిర్మాణ, విగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్ట మూడు రోజులు నిర్వహిస్తున్న కార్యక్రమానికి బుధవారం రోజు పోకల శంకర్-మమత దంపతులు హాజరై ఆలయంలో ప్రతిష్టించనున్న అష్టధాతువులతో తయారుచేసిన ఐదు కిలోల గంటను ఆలయ కమిటీ సభ్యులకు అప్పగించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి ఆమడగాని రాజు, మాజీ ఎంపిటిసి అతి రేవతి కుమారు, వడ్డే కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## అత్యాచారయత్నం కేసు తీర్పుపై సుప్రీంకోర్టు స్టే గర్వించదగ్గ విషయం..

-బాధితురాలి తరపున వాదించనున్న జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ అలయన్స్



**వరంగల్ బ్యూరో, ఏప్రిల్ , 2(ప్రజాజ్యోతి):** అత్యాచారయత్నం కేసు తీర్పు పై సుప్రీంకోర్టు స్టే విధించడం గర్వించదగ్గ విషయమని, బాధితురాలి తరపున జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ అలయన్స్ వారు వాదించనున్నట్టు షేర్ ఎన్జీవో డైరెక్టర్ జి గోపాలరెడ్డి తెలిపారు. అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ సుప్రీం కోర్ట్ ఇచ్చిన స్టే కు సంబందించిన వివరాలు ఆయన వెల్లడించారు. 11 ఏళ్ల బాలికను తాకరానిచోట పట్టుకోవడం ఆమె పై జామా దారాన్ని విరగొట్టడం, ఆమెను కల్వర్టు కిందకు లాగడం అత్యాచార ప్రయత్నం కాదని అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన వివాదాస్పద తీర్పుపై భారత సుప్రీంకోర్టు బుధవారం స్టే విధించింది. ఈ నిర్ణయం పిల్లల హక్కుల పరిరక్షణకు ఒక ముఖ్యమైన అడుగని షేర్ (సొసైటీ ఫర్ హెల్త్ అవేర్నెస్ రూరల్ ఎన్విరాన్మెంట్ ) డైరెక్టర్ గోపాలరెడ్డి అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ ఆలయన్స్ దాఖలు చేసిన ప్రత్యేక 05 పిటిషన్ను సుప్రీంకోర్టు అంగీకరించిందని, బాధితురాలికి ప్రాతినిధ్యం వహించడానికి అనుమతి ఇచ్చిందని తెలిపారు. జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ అలయన్స్ పిల్లల రక్షణ, హక్కుల కోసం 416 జిల్లాల్లో 250 కి పైగా ఎన్జీవోల నెట్వర్క్ తో కలిసి పోరాడుతోందని, షేర్ ఎన్జీఓ డైరెక్టర్ వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్ జిల్లాలో బాలల హక్కుల పరిరక్షణ కోసం పనిచేస్తుందని, దేశంలో ఒక్క ఆడబిడ్డ కూడా అన్యాయానికి గురి కాకూడదని అలాంటి వారికి ఈ అలయన్స్ అండగా నిలుస్తుందని తెలిపారు. పిల్లల హక్కుల పట్ల సర్వోన్నత న్యాయస్థానం ఎంత సున్నితంగా వ్యవహరిస్తుందో.. ఈ కేసు విషయంలో జోక్యం చేసుకోవడం ద్వారా మనకు అర్థమవుతుందన్నారు. అలహాబాద్ హైకోర్టు నిర్ణయం పై స్టే విధిస్తూ సుప్రీంకోర్టు వారు ఈ తీర్పు షాకింగ్, అసమర్థమైనదని తీవ్రంగా వ్యాఖ్యానించిందని తెలిపారు. ఈ కేసులో ముఖ్య విషయాలను ఆయన తెలియజేస్తూ.. ఈ తీర్పులో చేసిన కొన్ని పరిశీలనలు ముఖ్యంగా 21, 24, 26 పేరాలలో తీర్పు పూర్తిగా సున్నితత్వం లేకపోవడాన్ని గుర్తించారని దాదాపు నాలుగు నెలల చర్చల తర్వాత ఇచ్చిన ఈ తీర్పు చట్ట విరుద్ధంగా అమానవీయంగా ఉందని ధర్మాసనం పేర్కొందని తెలిపారు. మూడున్నర సంవత్సరాలకు పైగా ఎటువంటి ఎఫ్ఐఆర్ నమోదు చేయబడలేదని, అధికారిక దర్యాప్తు ప్రారంభించకుండా మూడు సంవత్సరాలకు పైగా కాలయాపన జరిగిందని పేర్కొన్నారు. పేద, దుర్బలమైన బాల బాధితురాలికి ఈ సుదీర్ఘ నిష్క్రియాత్మకమైన, తీవ్రమైన అన్యాయం జరిగిందని న్యాయస్థానం గుర్తించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో షేర్ ఎన్జీఓ ప్రతినిధులు శిరీష తదితరులు పాల్గొన్నారు.

## జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్రలో భూపాల్ పల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**గణపురంఏప్రిల్ , 2(ప్రజాజ్యోతి):** రాజ్యాంగ విలువల పై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యమని, ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి రాహుల్ గాంధీ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదానికి పిలుపు ఇచ్చినట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు గారు అన్నారు.బుధవారం భూపాలపల్లి నియోజకవర్గం గణపురం మండలం చెల్పూర్ మేజర్ గ్రామ పంచాయతీలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్రలో ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి ఇతర కాంగ్రెస్ ముఖ్య నేతలతో కలిసి పాల్గొన్నారు. ముందుగా గాంధీ, అంబేద్కర్ చిత్రపటాలకు పూల మాల వేశారు. అనంతరం పీఏసీఎస్ కార్యాలయం నుండి బస్టాండ్ కూడలిలోని గాంధీ విగ్రహం వరకు పాదయాత్రగా చేరుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... మన దేశ రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువల పై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. నేడు పేద, బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరటం లేదని, ప్రధానికి పేద ప్రజల కంటే బడా బాబులు ముఖ్యమన్నారు. రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదని, అంబేద్కర్, గాంధీ, పూలే లాంటి గొప్ప వాళ్ళ ఆలోచనలతో కూడిన ఒక పవిత్ర గ్రంథమన్నారు. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అనగదొక్కాలని చూస్తుందన్నారు. అమిత్ షా అంబెద్కర్ ను పార్లమెంట్ సాక్షిగా అవమానించారన్నారు. గ్రామ, మండల స్థాయిలో ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కోరారు. గాంధీ అంబెద్కర్ ఆశయాలను సిద్ధాంతాలను దేశంలో అమలు చేయాల్సిన సమయం వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో చిల్పూర్ పీఏసీఎస్ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి మాజీ ఎంపీపీ కాబట్టి రజిత రవీందర్ మాజీ వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రేపాక రాజేందర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు భువన సుందర్ మాజీ సర్పంచ్ వద్దుల విజయ అశోక్ రెడ్డి ఉపేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ వర్ధంతి కార్యక్రమం

-బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్



**కొడకండ్ల /జనగామ, ఏప్రిల్ , 2(ప్రజాజ్యోతి):** సర్దార్ సర్వాయి పాపన్న 315 వ వర్ధంతి సందర్భంగా బుధవారం మండలంలో ఘనంగా పాపన్న వర్ధంతి కార్యక్రమాలను నిర్వహించారు. మండల కేంద్రంలోని పాపన్న చౌరస్తాలో గల పాపన్న విగ్రహానికి గౌడ సంఘం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఏడునూతుల, రామవరం పలు గ్రామాలలో పాపన్న విగ్రహాలాకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు దేశగాని శ్రీశైలం గౌడ్, ముఖ్య అతిథులుగా దళితరత్న అందె యాకయ్య, కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు అందె శ్రీ వర్ణ, మసురం రవీందర్, మసురం వెంకటనారాయణ, మనోహర్, మార్గం రవీందర్, గౌడ సంఘం డైరెక్టర్లు, వివిధ సంఘాల నాయకులు, పాల్గొన్నారు. ఈ సందర్భంగా దళిత రత్న అందే యాకయ్య మాట్లాడుతూ పాపన్న బహుజన వీరుడు అని, బహుజనులను ఏకం చేసి రాజ్యాధికారం చేపట్టిన మహానుభావుడని ఆయన స్ఫూర్తిలో బహుజనులు అంతా నడవాలని పిలుపునిచ్చారు. ఏడునూతుల గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ దేశగాని నాగరాజు గౌడ్, గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడిశెట్టి వెంకన్న గౌడ్, గౌడ సంఘం నాయకులు, సభ్యులు, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులపై లాఠీ చార్జ్ చేయడం ప్రభుత్వ పిరికి చర్య

**- బిజెపి పట్టణ అధ్యక్షులు గాజుల నిరంజన్.**



**పరకాల ,ఏప్రిల్ , 2(ప్రజాజ్యోతి):** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలం ప్రక్రియను వ్యతిరేకిస్తూ నిరసన వ్యక్తం చేస్తున్న యూనివర్సిటీ విద్యార్థులపై కాంగ్రెస్ ప్రభుత్వం లాఠీచార్జ్ చేయడం పిరికి చర్య అని భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు గాజుల నిరంజన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు . ఈ మేరకు వారు మాట్లాడుతూ సెంట్రల్ యూనివర్సిటీ భూములను ,పర్యావరణాన్ని, మూగ జీవాలను కాపాడు కోవడానికి ప్రయత్నం చేస్తున్న అమాయక విద్యార్థులపై నిరంకుశ ధోరణిలో పోలీసులచే లాఠీ చార్జ్ చేయడం దుర్మార్గ చర్య అని అందుకు బాధ్యత వహి స్తూ రా ష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలని అన్నారు .రాష్ట్రంలో యూనివర్సిటీ భూములను కాపాడటానికి ,పర్యావరణాన్ని రక్షించ డానికి ఎంతటి పోరాటానికైనా భారతీయ జనతా పార్టీ ముందుంటుందని స్పష్టం చేశారు.

## సీతారాముల కళ్యాణ కరపత్రాల విడుదల



**శాయంపేట ఏప్రిల్ , 2(ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలోని అతి పురాతనమైన ఆరు శతాబ్దాల చరిత్ర కలిగిన శ్రీ మత్స్యగిరి స్వామి దేవాలయం లో ఆదివారం సీతారాముల కల్యాణాన్నివైభవంగా నిర్వహించుటకు ఏర్పాటు చేస్తున్నట్లు దేవాలయ చైర్మన్ సామల బిక్షపతి తెలిపారు. ఈ సందర్భంగా సీతారాముల కల్యాణ కరపత్రాలను దేవాలయ చైర్మన్ సామల బిక్షపతి అర్చకులు ఆరుట్ల కృష్ణమాచారి అడ్వకేట్ లెక్కల జలంధర్ రెడ్డి ఆవిష్కరించారు. ఆదివారం ఉదయం 10:30 గంటలకు తలంబ్రాలను తీసుకురావడం 11 గంటలకు కంది శ్రీనివాస్ రెడ్డి చే ధార్మిక ఉపన్యాసం మధ్యాహ్నం 12.05 నిమిషాలకు సీతారాముల కళ్యాణం మహోత్సవం నిర్వహించడం జరుగుతుందని కళ్యాణ అనంతరం లెక్కల లక్ష్మీ జలంధర్ రెడ్డి దంపతులచే మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో నీల సమ్మిరెడ్డి నీల రంగారెడ్డి గిద్దమారి సురేష్ కోమటి గణేష్ గొట్టిముక్కుల సుమన్ బత్తుల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణకాంత్ కుటుంబానికి నిత్యాసరాలు పంపిణీ

**-ఎస్.ఆర్.ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు**



**రాయపర్తి, ఏప్రిల్ , 2(ప్రజాజ్యోతి):** రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు బుధవారం రాయపర్తి మండల కేంద్రంలోపిల్లి కృష్ణ కాంత్ ఇటీవల మరణించగా బుధవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఎస్. ఆర్ . ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీ ల బియ్యం, ఆయిల్ క్యాన్ ను పంపిణి చేసిన ఎస్ ఆర్ ఆర్ఫౌండేషన్ చైర్మన్, బి. ఆర్. ఎస్ పార్టీ జిల్లా నాయకులుబిపరుపటి శ్రీనివాస్ రెడ్డి. ఈ సహాయం ను వారి కుటుంబ సభ్యులకు అందించిన ఎస్ . ఆర్ . ఆర్ .ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,, ఎస్. అర్. అర్. ఫౌండేషన్ ప్రతినిధులు గజావెల్లి ప్రసాద్స్థానిక మాజీ సర్పంచ్ గారే నర్సయ్య, మాజీ ఎంపీటీసీ ఐత రామ్ చందర్,గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రామ్,చిన్నల ఉప్పలయ్య, గబ్బేట యాకయ్య, ఎం డీ యూసఫ్, గుడ్ల గురునాథం, చందు సతీష్, ఉబ్బని సింహాద్రి, మైస వెంకటే శం, కిషోర్, ఐత రవి, పిరని రాజు, అశోక్, పిరని రవీందర్, గారే నరేష్, పాల్గొన్నారు.

## నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

**నర్సంపేట/ఏప్రిల్ , 2 (ప్రజాజ్యోతి):** నర్సంపేట పట్టణంలో భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ ఆధ్వర్యంలో గత ఐదు సంవత్సరాల నుండి పేద మధ్యతరగతి ప్రజలకు ఉచిత రేషన్ ఇస్తున్నటువంటి భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ రేషన్ షాప్ దగ్గర పాలాభిషేక కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి హాజరై ప్రధానమంత్రి మోడీ చిత్రపటానికి పాలాభిషేకంచేసినారు. అనంతరం లబ్ధిదారులతో మాట్లాడుతూ ఈ రేషన్ బియ్యం ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం కింద వస్తున్నట్టు లబ్ధిదారులకు వివరించి అక్కడ ఉన్న కేంద్ర ప్రభుత్వ సహాయాన్ని క్లుప్తంగా వివరించే బోర్డును ప్రజలందరూ వీక్షించే విధంగా రేషన్ షాప్ ముందు అమర్చడం జరిగింది. అనంతరం స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసినటువంటి పత్రిక సమావేశం లో వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం కింద ప్రతి సంవత్సరం తెలంగాణకు 10,000 కోట్ల రూపాయలు ఖర్చు కేంద్ర ప్రభుత్వం భరిస్తుందని రాష్ట్రంలో ప్రతి ఒక్క లబ్ధిదారునికి ఐదు కిలోల బియ్యం చొప్పున ఇస్తుందని రాష్ట్ర ప్రభుత్వం కేవలం ఒక కిలోకి మాత్రమే ఖర్చు భరిస్తుందని అంతేకాక రైతుల వద్ద నుండి సేకరించే బియ్యానికి, బియ్యం నింపడానికి సంచులకి, సంచులను కట్టే తాడుకి, రవాణాకి, కూలీలకి కేంద్ర ప్రభుత్వమే డబ్బులు చెల్లిస్తుందని మరియు ఈ ప్రక్రియను నిర్వహించేం దుకు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న అప్పుకి వడ్డీతో సహా కేంద్ర ప్రభుత్వం భరిస్తుంది. అలాంట ప్పుడు రేషన్ బియ్యం మొత్తం మేమే ఇస్తున్నామని కాంగ్రెస్ ప్రభుత్వం ఎలా చెప్పుకుంటారు అని ఇది వారి విజ్ఞతకే వదిలేస్తున్నాం అని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజల మీద చిత్తశుద్ధి ఉంటే అర్హులైన నిరుపేదలందరికీ వెంటనే రేషన్ కార్డులు జారీ చేయాలని ఆ తర్వాతనే రేషన్ షాపుల యొక్క ప్రారంభోత్సవాలుగాని ఇంకా ఇతర కార్యక్రమాలు అయినా చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. నర్సంపేట నియోజకవర్గం లోని వివిధ మండలాల్లో ఉన్నటువంటి 182 రేషన్ షాపుల్లో కేంద్ర ప్రభుత్వం ఇస్తున్నటువంటి సహాయాన్ని క్లుప్తంగా తెలిపే బోర్డ్లను అమర్చాలని పౌర సరఫరాల శాఖ అధికారులను డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచంద్రారెడ్డి, ఓబిసి మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం ఆంజనేయులు, జిల్లా కార్యదర్శి గుడిపూడి రాధాకృష్ణ,నర్సంపేట రూరల్ మండల అధ్యక్షులు తనుగుల అంబేద్కర్, దుగ్గొండి



మండల అధ్యక్షులు నేదురు రాజేందర్, నల్లబెల్లి మండల అధ్యక్షులు తడుక వినయ్, ఖానాపురం మండల అధ్యక్షులు రాధారపు అశోక్, నెక్కొండ మండల అధ్యక్షులు నాయిని అశోక్, జిల్లా కౌన్సిల్ మెంబర్స్ బుద్దిరెడ్డి ప్రతాప్ రెడ్డి, గంగిడి మహేందర్ రెడ్డి, పొదిల్ల రామచందర్, జల్లి మధు, జిల్లా నాయకులు ఆబోతు రాజు యాదవ్,కొంపల్లి రాజు, ముఖిడే ప్రభాకర్, మహిళా మోర్చ నాయకురాలు సూత్రపు సరిత, మార్త సంధ్యారాణి, యువ మోర్చ జిల్లా నాయకులు అచ్చ దయాకర్, కొంకిస విగ్నేష్ గౌడ్, దుగ్యల సమయ్య, జిల్లా ఎస్టీ మోర్చ నాయకులు బానోతు రాజేందర్ మరియు బానోత్ రమేష్, నర్సంపేట పట్టణ నాయకులు ఠాకూర్ విజయ సింగ్, కందికొండ శ్రీనివాస్, కాసుల నాగేంద్రబాబు, సామల ప్రవీణ్ కుమార్, చిలువేరు అన్వేష్, పురాని దేవేందర్,కొండ బత్తుల క్రాంతికుమార్,చేను నరేష్, చొప్పరి రాజేష్, తౌట నిశాంత్, వరంగంటి రాజ్ కుమార్ వివిధ మోర్చాల నాయకులు, పార్టీ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## సంగెం మండలంలో.."సన్నబియ్యం సంబరం"

**సంగెం,ఏప్రిల్ , 2(ప్రజాజ్యోతి):** ఉచిత సన్నబియ్యం పథకం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సాహసోపేతమైన నిర్ణయం అని,ఈ పథకాన్ని మార్చే శక్తి భవిష్యత్తులో ఎవరికీ ఉండదని పేదల సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించడం జరిగిందని పరకాల శాసనసభ్యులు



రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు . బుధవారం రోజున మండలంలోని గవిచర్ల,మొండ్రాయి పల్లార్గూడ గ్రామలలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి సన్నబియ్యం పథకన్ని ప్రారంభించారు. అనంతరం డప్పు చప్పుల్లతొ మహిళల కోలాటాలు ఆటపాటలతో ఘన స్వాగతం పలికారు కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని రేషన్ డీలర్ల వద్ద పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు. ఎమ్మెల్యే రేవూరి మాట్లాడుతూ.. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు డాక్టర్ మన్మోహన్ సింగ్ హయంలో ఆహారభద్ర చట్టాన్ని తీసుకోవచ్చి పేదల ఆకలి తీర్చే ప్రయత్నం చేశామన్నారు. సన్నబియ్యం పథకమును తీసుకువచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, సివిల్ సప్లై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి,మంత్రివర్గానికి పరకాల నియోజకవర్గ ప్రజల తరఫున ధన్యవాదాలు తెలిపారు. ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని మెరూపరుస్తూ గత ప్రభుత్వం చేసిన అప్పులను తీర్చుతూ,పేద బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. సన్నబి య్యం పథకాన్ని ప్రారంభించడం అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు. కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరుస్తున్నాయని,ఎన్నికలు వచ్చిన ప్రతి హామీని దశలవారీగా అమలు చేస్తామని తెలిపారు. తహసీల్దార్ బి. రాజ్ కుమార్,ఎంపిడిఓ కే. రవీందర్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాదవరెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్స్ మెట్టుపల్లి రమేష్, మడత కేశవులు,కందగట్ల నరహరి,ఏఎంసి డైరక్టర్లు అచ్చ నాగారాజు,నర్సింహానాయక్,ఎస్సి సెల్ అధ్యక్షులు గుండేటి రాజుకుమార్,మైనార్టీ సెల్ అధ్యక్షులు మహ్మద్ పాషా,మాజీ సర్పంచులు గూడా కుమారస్వామి,మెరుగు మల్లేశం,నాయకులు వాసు,పోషాల నవీన్,దుడ్డే చిరంజీవి,అనుముల కుమారస్వామి,యూత్ నాయకులు మహిళా ప్రజాప్రతినిధులు,రేషన్ డీలర్లు,దుడ్డే వెంకటేశ్వర్లు, సురయ్య,అధికారులు,మహిళలు,పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని కాపాడడం మనందరి బాధ్యత:ఇనుగాల వెంకట్ రామ్ రెడ్డి

**జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ పరిరక్షణ పాదయాత్ర ప్రారంభం**

**బతివానిపల్లి నుండి శనిగరం వరకు ర్యాలీ నిర్వహించిన కాంగ్రెస్**

**హాజరైన కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్ రామ్ రెడ్డి, పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్**



**కమలాపూర్ ,ఏప్రిల్ , 2(ప్రజాజ్యోతి):** పోరాడి సాధించుకున్న భారత దేశ స్వాతంత్ర్యంలో మహాత్మా గాంధీ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పోరాటాల స్ఫూర్తితో నేటి యువత భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ఇనుగాల వెంకటరామిరెడ్డి అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని బత్తివానిపల్లి గోపాల్ పూర్ మీదుగా శనిగరం వరకు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పరిరక్షణ పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ ఇంచార్జ్ ప్రణవ్ హాజరయ్యారు. ఇనుగాల మాట్లాడుతూ.. రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసే కుట్రలు పార్లమెంటులో జరుగుతున్నాయని, అందుకు నిదర్శనం అమిత్ షా మాటలేనని, రాజ్యాంగం పట్ల అంబేద్కర్ పట్ల అమిత్ షా మాట్లాడిన మాటలు వెనక్కి తీసుకొని రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. బిజెపి ప్రభుత్వం దేశంలో అరాచకాలను ప్రజల్లోకి తీసుకు వెళుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రణవ్ బాబు మాట్లాడుతూ రాజ్యాంగ పరిరక్షణ చేయడం అంటే దేశాన్ని రక్షించుకోవడమేనని, దేశం బిజెపి చేతిలో బందీగా మారిపోయే ప్రమాదం ఉందని వారి అరాచకాలు దేశానికి ఎంతో ప్రమాదం అని రానున్న రోజుల్లో దేశంలోని ప్రజలంతా ఏకమై బిజెపి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ మార్కెట్ చైర్మన్ ఝూన్సీ రవీందర్,వైస్ చైర్మన్ దేశిని ఐలయ్య,కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాట్ల రమేష్, గుండెపు చరణ్ పటేల్, బాలసాని రమేష్ గౌడ్,తడక శ్రీకాంత్, డాక్టర్ మౌటం కుమారస్వామి, విష్ణు దాసు వంశీధర్ రావు,పుల్ల శోభన్ బాబు, కొండపాక మనీష్, దూడ శ్రీకాంత్, వాసాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సన్నబియ్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల కడుపు నింపుతుంది

-ఇచ్చిన హామీలను నెరవేర్చడం పట్ల హర్షం వ్యక్తం

-సీఎం, మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే రేవూరి చిత్రపటాలకు పాలాభిషేకం

-కృతజ్ఞతలు తెలిపిన మాజీ కౌన్సిలర్ ఉమాదేవి రఘుపతి గౌడ్



**పరకాల ఏప్రిల్ , 2(ప్రజాజ్యోతి):**
పేదల పార్టీగా ఇచ్చిన మాటను నిలబెట్టుకొని సబ్బండ వర్గాల సంతోషాన్ని రాష్ట్ర ప్రభుత్వం పండగల చేస్తుందని కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్ మార్క ఉమాదేవి రఘుపతి గౌడ్ అన్నారు. సన్న బియ్యం రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న తరుణంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఉమాదేవి రఘుపతి గౌడ్ మాట్లాడుతూ దేశ చరిత్రలో సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న సంక్షేమ పథకాలు చరిత్రలో నిలిచిపోతాయని అన్నారు. పేదల కడుపు నింపిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అండగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ మైనారిటీ సెల్ మాజీ అధ్యక్షుడు ఎండి అలీ, పరకాల పట్టణ కాంగ్రెస్ సమన్వయ కమిటీ సభ్యులు మార్క రఘుపతి గౌడ్, ఇందిరమ్మ 14వ వార్డు కమిటీ సభ్యులు కొక్కిరాల స్వాతి, అమీనా, అశోక్, విజయ్, నజియాపాల్గొన్నారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్ కు కృతజ్ఞతలు తెలిపిన తాజా మాజీ ఉప సర్పంచ్ తంగెళ్ల ప్రవీణ్ కుమార్

**ఎల్కతుర్తి ఏప్రిల్ , 2(ప్రజాజ్యోతి):**



కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, మంత్రుల కు కృతజ్ఞతలు తెలిపిన ఎల్కతుర్తి మండలం జిలుగుల గ్రామానికి చెందిన తాజా మాజీ ఉపసర్పంచ్ తంగెళ్ల ప్రవీణ్ కుమార్. కృతజ్ఞతలు తెలిపారు. ప్రవీణ్ మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మెనూ పేస్టు ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉగాది కానుకగా సన్న బియ్యం పంపిణీ ప్రారంభించారు. ఈ పథకం చరిత్రలో నిలిచిపోతుందని రేపు రాబోయే రోజుల్లో ఏ ముఖ్యమంత్రి అయినా ఈ పథకాన్ని కొనసాగించాల్సిందే కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ పేదల కోసమే ఆలోచిస్తుందని అందుకే వారి ఆకలి తీర్చేందుకు ఈ పథకాన్ని తేవడం జరిగిందని తెలిపారు. శ్రీమంతుల తరహాలో పేదలు కూడా సన్నబియ్యం తినాలనే ఆలోచన తో దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఈ ప్రజా ప్రభుత్వంలో సన్న బియ్యం పథకం ప్రారంభించడం ఎంతో హర్షదగిన విషయం అని తెలియజేశారు.

## బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షున్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**హసన్ పర్తి, ఏప్రిల్ , 2(ప్రజాజ్యోతి):**
హసన్ పర్తి మండల బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు డా. బండి రజిని కుమార్ మాతృమూర్తి బండి సారమ్మ అనారోగ్యంతో ఇటీవల మరణించగా నేడు వారి నివాసానికి వెళ్లి ఆయన కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తో కలిసి పరామర్శించిన స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, తక్కళ్లపల్లి రవీందర్ రావు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ బృందం రజిని కుమార్ కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. మాజీ కార్పొరేషన్ ఛైర్మన్లు కేతిరెడ్డి వాసుదేవ రెడ్డి, వై. సతీష్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు బొల్లికొండ వీరేందర్, నయీం, రవి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శరత్, బిఆర్ ఎస్ కె యు అధ్యక్షులు ప్రశాంత్, ఇంచార్జి జెట్టి రాజేందర్, వీరుపాల్గొన్నవారిలో ఉన్నారు. 50

## సన్నబియ్యం కంటే ప్రభుత్వం సమాన భూ పంపిణీ చేయాలి

-ధర్మసమాజ్ పార్టీ జిల్లా కార్యదర్శి బొంకూరి రాజు



**ఎల్కతుర్తి ఏప్రిల్ , 2(ప్రజాజ్యోతి):**
ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ధర్మ సమాజ్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యదర్శి బొంకూరి రాజు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సన్న బియ్యం పంపిణీ పథకాన్ని స్వాగతిస్తూనే రాష్ట్ర ప్రభుత్వం ప్రతి కుటుంబానికి భూమిని సమానంగా పంపిణీ చేసినప్పుడే ప్రజలందరి ఆకలి తీరుతుంది అణగారిన వర్గాలకు ఆత్మగౌరవం ఏర్పడుతుంది అని అన్నారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 సంవత్సరాలు కావస్తున్నప్పటికీ ఆర్టికల్ 21 ప్రకారం మనిషికి జీవించే హక్కు ముఖ్యమని భావించి జీవించడానికి అవసరమైన పోషకాహారాన్ని ప్రభుత్వాలు ప్రజలకు అందించలేకపోతున్నాయి మన రాష్ట్రంలో నిరుపేద నిత్య శ్రామిక ప్రజలు ప్రతిరోజు కూలీ పని చేస్తే గాని పూట గడవని కుటుంబాల ప్రజలు పోషకాహార లోపంతో రక్తహీనతతో అనారోగ్యం పాలవుతూ వారి శరీరాలు ఎముకల గూడుల మారిపోతున్నాయి దీనికి కారణం ప్రభుత్వాల వివక్షపూరితమైన నిర్లక్ష్య వైఖరి మార్కెట్లో నిత్యవసర వంట సరుకుల ధరలు పెరిగిపోతుంటే నిరుపేద ప్రజలకు వాటిని కొనే ఆర్థిక స్తోమత ఉండడం లేదు ప్రతి రేషన్ కార్డు దారునికి బియ్యంతో పాటుగా పప్పు ధాన్యాలు గోధుమలు వంటనూనె గృహ అవసరాలకు ఉపయోగపడే సరుకులను మరియు న్యూట్రిషన్ ఫుడ్ ను ప్రభుత్వాలు సబ్సిడీతో పంపిణీ చేయడంలో విఫలం చెందాయి అని విమర్శించారు . పేద ప్రజలు సాగు చేసుకుంటున్న అసైన్డ్ భూములను సైతం ప్రభుత్వాలు బలవంతంగా లాక్కొని కార్పోరేట్ వ్యవస్థకు కట్టబెడుతున్నాయి మాభూమి మా చేతుల్లో ఉన్నప్పుడు శ్రామిక వర్గాల ఉత్పత్తి కులాల సాగు బడిలో ఆహార ఉత్పత్తి జరిగి ప్రజల ఆకలి తీరుతుంది ప్రతి ఒక్కరు పోషకాహారంతో ఆరోగ్యంగా ఉండగలుగుతారు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కంటే ప్రభుత్వం సమాన భూ పంపిణీ చేయడం ద్వారా పేద ప్రజలకు సబ్బండ వర్గాలకు అభివృద్ధి చేకూరుతుంది ఆత్మగౌరవం ఏర్పడుతుందని ఈ సందర్భంగా బొంకూరి రాజు అన్నారు. 52

## ఎల్కతుర్తి రజతోత్సవ సభను విజయవంతం చేయండి:చల్లా

బిఆర్ఎస్ పార్టీ సత్తా ఏంటో చూపించాలని పిలుపు

పరకాల నుండి భారీ సంఖ్యలో వెళ్లేలా ప్లానింగ్..!

కార్యకర్తలకు పిలుపునిచ్చిన మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి





**హనుమకొండ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ , 2(ప్రజాజ్యోతి):**
ఏప్రిల్ 27న వరంగల్ కేంద్రంగా గులాబీ పార్టీ రజతోత్సవ కార్యక్రమంతో కెసిఆర్ కార్యకర్తల్లో మళ్ళీ జోష్ నింపేందుకు సిద్ధమవుతున్న తరుణంలో పరకాల నియోజకవర్గంలో గులాబీ పార్టీ సత్తా చూపించాలని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. బుధవారం హనుమకొండ లోని చల్లా ధర్మారెడ్డి నివాసంలో పరకాల, నడికూడా, ఆత్మకూర్, దామెర, గీసుకొండ, సంగెం, వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో డివిజన్లు 15, 16, 17 సమన్వయ కమిటీ సభ్యులతో సమావేశమయ్యారు. చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ మోసపూరిత హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలను మరిచి ప్రజలను మోసం చేస్తుందని, 15 నెలల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం పై తీవ్ర వ్యతిరేకత ఏర్పడిందని, స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెబుతారన్నారు, పార్టీ శ్రేణులు మరికొంత కాలం ఓపిగ్గా ఉండాలని, అధినేత ఆదేశాలతో ఈనెల 27న ఎల్కతుర్తి శివారులో జరిగే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు భారీ సంఖ్యలో నియోజకవం నుండి తరలి వెళ్లాలని మండలాల బాధ్యులు గ్రామాల్లోకి వెళ్లి సమావేశాలు నిర్వహించి పెద్ద ఎత్తున కేసీఆర్ కు అండగా తరలి వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో పలు మండలాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మతిస్థిమితం సరిగాలేని విద్యార్థిని తల్లిదండ్రులకు అప్పగింత



**ఆత్మకూరు,ఏప్రిల్ , 2(ప్రజాజ్యోతి):**
మతిస్థిమితం సరిగా లేని విద్యార్థినిని ఆత్మకూరు పోలీసులు తల్లిదండ్రులకు అప్పగించారు. శాయంపేట మండలం పెద్ద కొడపాక గ్రామానికి చెందిన కోగిల సంధ్య కాకతీయ యూనివర్సిటీలో ఎంఏ తెలుగు చదివింది. ఈ క్రమంలో ఒక సంవత్సరం నుండి మతిస్థిమితం సరిగా ఉండడం లేదు. మంగళవారం రాత్రి తొమ్మిది గంటలకి వారి అమ్మా నాన్న అయిన సదానందం మరియు సునీత తో కలిసి ఇంట్లో పడుకున్నారు. తర్వాత వారు ఉదయం 4 గంటలకు లేచి చూసేసరికి వాళ్ళ కూతురు ఇంట్లో కనబడలేదు. ఆ సమయంలో ఆత్మకూరు పోలీస్ స్టేషన్ నందు బ్లూ కోల్ట్స్ విధులు నిర్వహిస్తున్న కె శ్రీనివాస్ కానిస్టేబుల్ మరియు హోంగార్డ్ కనకాజిలు ఉదయం గూడేప్పాడు క్రాస్ రోడ్ వద్ద పెట్రోలింగ్ చేస్తుండగా ఒంటరిగా నడుచుకుంటూ వెళుతున్న ఒక మహిళ అగుపడేసరికి, అనుమానాస్పదంగా తిరుగుతుంటే వారు ఆమెను ఆపి వివరాలు తెలుసుకోవడానికి ప్రయత్నించగా ఆమె ఎలాంటి సమాధానం చెప్పలేదు. వెంటనే ఆమె మైనర్ బాలిక అనుకోని 1098 చైల్డ్ హెల్ప్ లైన్ వారికి సమాచారం అందించి పోలీస్ స్టేషన్ కి ఉదయం తీసుకు వెళ్లడం జరిగింది. హనుమకొండ జిల్లా చైల్డ్ లైన్ ఆఫీసర్లు ఉదయం ఆత్మకూరు పోలీస్ స్టేషన్ కి వచ్చి ఎంక్వయిరీ చేస్తున్న సమయంలో మతిస్థిమితం లేని సంధ్య తండ్రి అయిన కోగిల సదానందం శాయంపేట పోలీస్ స్టేషన్ లో తన కూతురు కనబడుట లేదు అని దరఖాస్తు చేసి వెతుకుతుండగా, ఆత్మకూరు పోలీస్ స్టేషన్ లో తన కూతురు ఉన్నదని తెలుసుకొని, ఆత్మకూరు పోలీస్ స్టేషన్ కి రావడం జరిగింది. వెంటనే మేము వారికి సంబంధించిన వివరాలు తెలుసుకొని మతిస్థిమితం లేని సంధ్యని వారి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగింది. ఒంటరిగా తిరుగుతున్న మతిస్థిమితం లేని మహిళని చేరదీసి వారి తల్లిదండ్రులకు అప్పగించిన కానిస్టేబుళ్లు అయిన కె శ్రీనివాస్, ప్రవలిక , రమాదేవి మరియు కనకాజి హోంగార్డ్ లను ఈ సందర్భంగా ఆత్మకూరు ఇన్స్పెక్టర్ మరియు ఎస్ఐ అభినందించారు.

## ఒంటేరు సాంబయ్యలపార్థివ దేహానికి ఘన నివాళులు

-బిఎస్పి పట్టణ అధ్యక్షులు మడికొండ రవళి.

**పరకాల ,ఏప్రిల్ , 2(ప్రజాజ్యోతి):**
మున్సిపాలిటీ పరిధిలోని రెండవ వార్డ్ సి ఎస్ ఐ కాలనీకి చెందిన ఒంటేరు సాంబయ్య (దయ్యం సాంబయ్య )అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం మృతి చెందడంతో బుధవారం బహుజన సమాజ్ పార్టీ పట్టణ అధ్యక్షులు మడికొండ రవళి వారి పార్థివ దేహాన్ని సందర్శించి పూల మాల వేసి ఘన నివాళులర్పించారు . వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందడం బాధాకరమని ,ప్రభుత్వం తరఫున ఆర్థిక సహాయం అందేలా చూస్తానని భరోసా కల్పించారు .ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ నాయకులు శనిగరపు రాజు ,పసుల వినయ్ ,కర్రీ రమేష్ ,విష్ణు ,మడికొండ రాజు ,బొచ్చు రవికుమార్ ,మడికొండ రవి ,ఒంటేరు ఐలమ్మ ,మడికొండ భద్రమ్మ, ఒంటేరు మంజుల ,తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాస పథకాన్ని సద్వినియోగం చేసుకోండి




**-జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను**

**పరకాల ఏప్రిల్ , 2(ప్రజాజ్యోతి):**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను పిలుపునిచ్చారు. బుధవారం హనుమకొండ జిల్లా పరకాల మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. వయసు 21 నుండి 60 సంవత్సరాల వరకు ఉన్న నిరుద్యోగులు ఈ పథకానికి అర్హులన్నారు. ఎంపీడీవో పెద్ది ఆంజనేయులును ప్రత్యేకంగా అభినందించారు. రాజీవ్ యువ వికాస పథకంలో వ్యవసాయతర రుణాలు, వ్యవసాయ సంబంధిత రుణాలు, అర్హులైన ప్రతి ఒక్కరు ఓబి ఎంఎంఎస్ వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకొని రెండు జిరాక్స్ చెట్లను మండల పరిషత్ కార్యాలయంలో అందించాలన్నారు. ఈనెల 14 వరకు గడువు ఉండడంతో ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల ఆర్డిఓ డాక్టర్ కె నారాయణ, డిఆర్డిఓ ఏవో శ్రీనివాస్ రెడ్డి, పర్యవేక్షకులు శైలశ్రీ, ఏపీఓ ఇందిర తదితరులు పాల్గొన్నారు. 63

